ANDHRA BHOOMI Phones: Editorial — 74883
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72246

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. R. 308

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111686

(B.A.P.)

సంపుటి 7 : సంచిక 170 ★ సికిందరాబాద్ 24-3-1967 శుక్రవారం ★ 6 పేజీలు : 10 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏకంటు ద్వారా	పోస్టు ద్వారా	ఏమావం ద్వారా
సంవత్సరానికి	40-00	44 00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

వివాహములకు
బనారసు, కంచి, బెనారసు,
గద్వాల చీరెలు
ఆర్.ఆర్. గోపాల్
పత్తర్ ఘట్టి, హైదరాబాద్
ఫోన్ నెంబర్ : (41854)

రాష్ట్రతాత్కాలిక బడ్జెట్‌లో 2 కోట్ల 71 లక్షల రూపాయల లోటు

ప్రస్తుతానికి పన్నుల హెచ్చింపు, కొత్తఖర్చులు లేకుండా అంచనాలు ఉభయ శాసనసభలకు సమర్పణ

ప్రణాళికా వ్యయం పరిమాణాన్ని తగ్గించేదే లేదని అసెంబ్లీలో బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23

రెవెన్యూ వద్దుక్రింద రెండు కోట్ల 71 లక్షల రూపాయల మేర లోటు కల 1967-68వ సంవత్సర తాత్కాలిక బడ్జెట్‌ను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీకి సమర్పించారు.

ప్రణాళికా పథకాలకు కేంద్రమండి లభిస్తుందనుకుంటున్న నాలుగున్నర కోట్ల రూపాయలు కూడా కలుపుకుంటె 1967-68వ సంవత్సరంలో 179 కోట్ల 40 లక్షల మేరకు ఆదాయం లభించగలదని అంచనా వేసారు 182 కోట్ల 11 లక్షల రూపాయల మేర వ్యయ మవుతుందని అంచనా వేసారు

సవరించిన అంచనాల ప్రకారం 1966-67వ సంవత్సర ఆదాయం 177 కోట్ల 43 లక్షల రూపాయలు కాగా వ్యయం 185 కోట్ల 84 లక్షలు అనగా 30 లక్షల 70 వేల రూపాయల మేర మిగులు ఉంటుందని ముందు భావించగా చివరికు 8 కోట్ల 41 లక్షల రూపాయల మేర లోటు వర్షదిగట్టు అంచనాలు తెలుపుతున్నాయి.

ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగంలో కొత్త పన్నుల ప్రతిపాదనలు కాని కొత్త కార్యక్రమాలపై వ్యయపరచే సూచనలు కానీ లేవు అయితే ఖాస్ వెలలో మామూలు బడ్జెట్ సమర్పించే టప్పుడు ఆ ప్రతిపాదనలు చేసే అవకాశం ఉన్నది

వ్యయకర్తన చర్యలద్వారా అలోటును భర్తీచేయనున్నట్లుఆర్థికశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చెప్పారు. అభివృద్ధిపథకాలకు సంబంధించిన కార్యక్రమాలలో ముఖ్యంగా వ్యయకర్తన చర్యలుపాటిస్తారు ప్రభుత్వయంత్రాంగ నిర్వహణలో పదిశాతంమేర వ్యయాన్ని తగ్గించడం తోనహా తాముగైకొనతలచిన పలు చర్యలను ఆయన ప్రకటించారు. కొత్తగా వ్యయం లేకుండా చూస్తారు ఇంతవరకు భర్తీకాని ఉద్యోగాలలో కొత్తవారిని ఇప్పుడిక నియమించకపోవడం పబ్లిక్ వర్క్స్ శాఖలో పని పరిమాణాలు నిర్ణయించడం భవనాల నిర్వహణ భర్చుమానడంవంటి చర్యలలో పాటు పన్నులు, బకాయిలు వసూళ్ళలో యంత్రాంగం సమర్థవంతంగాపనిచేసేట్లు చూడడానికికూడా చర్యలు గైకొంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

1966-67వ సంవత్సర ఆరంభంలో 54 కోట్ల 48 లక్షల రూపాయల మేర తరుగు ఉండగా సంవత్సరాంతానికి 27 కోట్ల 41 లక్షల రూపాయల మేరకు ఉంటుందని భావిస్తున్నారు. రికవర్యాంతుముండి పోవర్ డ్రాపులద్వారా లభించవలేమకున్న డబ్బును తిరిగి చెల్లించడానికిగాను 44 కోట్ల 35 లక్షలరూపాయలు కేంద్రం రుణ సహాయం అందజేసింది. దీనిలో 13 కోట్ల 35 లక్షల రూపాయలు తిరిగి చెల్లించారు. కేంద్రం మండి రుణ సహాయం లభించడం వల్ల పరిస్థితి కొంత మెరుగైనది

పోవర్ డ్రాపులపట్టిరర్వ్‌బ్యాంకుపై ఖరిని వ్యయాలను దృష్టిలో పెట్టుకొని తిరుగు భర్తీకై ఇంకా సహాయం అందజేయాలని కేంద్రాన్ని అభ్యర్థించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు

ఈ క్లిష్ట పరిస్థితిదృష్ట్యా 1967-68వ సంవత్సరంలో ప్రణాళికా కేటాయింపు భాగాతగ్గింది 1966-67వ సంవత్సరంలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి విభాగాలను మినహాయించి మిగతా అన్ని పథకాలకుకలిపి ఎంత కేటాయించారో వాటిలోగవవంతుకంటె తక్కువమొత్తాన్ని దానిలోమాత్రమే ఈ సంవత్సరంలో అభివృద్ధిపథకాలకు పెట్టుబడి లభిస్తుంది. 1966-67వ సంవత్సరంలో 94 కోట్ల 88లక్షల రూపాయలు మొత్తంవ్యయం కాగా 67-68లో ఆ మొత్తం 70 కోట్ల 26లక్షల రూపాయలు ఉంటుంది

ప్రణాళికా పథకాలలో ముఖ్యమైన వాటికి ఈ క్రింది విధంగా కేటాయించారు

నాగార్జునసాగర్ 8 కోట్ల 50 లక్షలు పోచంపాడు ఒకకోటి 20 లక్షలు తుంగభద్ర ఎగువ కాలువ 71 లక్షలు ఎగువ సీలేరు విద్యుచ్ఛక్తి పథకం కోటి 45 లక్షలు శ్రీశైలం 4 కోట్ల 20 లక్షలు బలిమేల 3 కోట్ల 79 లక్షలు

అలీసాగర్ కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి పథకాన్నీ రామగుండం థర్మల్ విద్యుచ్ఛక్తి పథకాన్నీ దిగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి పథకాన్నీ విద్యుచ్ఛక్తిబోర్డు అమలు పరుస్తున్నది

అయితే ప్రణాళికా వ్యయపరిమితిని 522 కోట్ల రూపాయలకంటె తగ్గించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టంచేసారు

ఈ తాత్కాలికబడ్జెట్ అంచనాలను లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో శ్రీ తోట రామస్వామి ప్రతిపాదించారు.

ప్రసంగ పాఠం

"ప్రస్తుతపథ్య స్వల్పకాలంపాటుసమావేశమవుతున్నందున ఇదికేవలం తాత్కాలిక బడ్జెటుమాత్రమే శాసనగు నెలల

(మిగతా 2వ పేజీలో)

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి అసెంబ్లీలో 1967-68 తాత్కాలిక బడ్జెట్‌ను సమర్పిస్తున్న దృశ్యం.

రూపాయి విలువ తగ్గింపు వల్ల మేలు కలుగలేదు

లోక్‌సభలో ఉపప్రధాని మొరార్జీ ఒప్పుకోలు: తిరిగి అట్టిచర్య గైకొనే ప్రసక్తి లేదని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23 (పి.టి.ఐ)

రూపాయి విలువ తగ్గించినందువల్ల అనుకొన్న సత్ఫలితం కలుగ లేదని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ఒప్పుకొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థపై రూపాయి విలువ తగ్గింపువల్ల కలిగిన ప్రభావం గురించి సభ్యులు గుప్పించిన ప్రశ్నావరంపరకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ పై అభిప్రాయంప్రకటించారు. తిరిగి రూపాయి విలువ తగ్గించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

"నా అధికారంలో ఉన్నంత కాలం తిరిగి మరోసారి రూపాయి విలువతగ్గించడం జరగబోదు" అని శ్రీ మొరార్జీ అన్నారు.

రూపాయి విలువ తిరిగి తగ్గించాలనే ప్రతిపాదనేదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని కూడా ఆయన అన్నారు.

రూపాయి విలువ పెంచే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందాఅనిప్రశ్నించగా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా మాత్రమే అది సాధ్యమనీ" అందుకై గైకొన వలసిన చర్యలను గురించి యోచిస్తున్నాము. తప్పక ఆ చర్యలు గైకొంటాము," అని శ్రీ దేశాయ్ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు "తొందరపాటుతో అవాలోచితంగా" గైకొన్న చర్యా అని వర్ణిస్తూ సభ్యులు పెక్కు ప్రశ్నలు అడుగగా. తొలుత ఆర్థిక మంత్రి వాటిని జాబితా చేశారు.

రూపాయి విలువ తగ్గింపు ఎంత వరకు విజ్ఞతాయుతం అని శ్రీ భర్షి సింగ్ ప్రశ్నించారు. దానిపై ఇప్పుడెన్ని అభిప్రాయాలు ప్రకటించబడా ఆవాస్తవాన్ని మార్చుతోవు అని శ్రీ దేశాయ్ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపును గురించి వాస్తవంగా ఇప్పుడు సభత్వం అభిప్రాయపడేమిటో సభ్యులు తెలుపుతో గోరుతున్నారనీ. ఆర్థిక మంత్రి అవిషయాన్ని అస్పష్టంగా పరచలేయకూడదని ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ అన్నారు.

"రూపాయి విలువ తగ్గింపువల్ల ఆశించిన సత్ఫలితం కలుగలేదని "ఆర్థికమంత్రి ఒప్పుకోవటంతో సభ్యులు

(మిగతా 6వ పేజీలో)

పంచాయతీరాజ్ వ్యవస్థ రద్దుకు సూచన

బడ్జెట్‌పై ప్రతిపక్షాల వ్యాఖ్యలు, విమర్శలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 23

ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర తాత్కాలిక బడ్జెట్ దివాళాకోరుగా ఉన్నదని ప్రతిపక్ష ప్రముఖులలో కొందరు వ్యాఖ్యానించారు

బడ్జెట్‌లో సూచించిన స్వల్పమైన లోటు సరైనది కానందున అసలు బడ్జెట్ మతయాదుచేసిన విధానమే లోపభూయిష్ఠమైనదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గోతు లచ్చన్న అన్నారు ప్రభుత్వం తీసుకునే చర్యలు కూడా లోటులో భాగమేనని అయితే ఈ చర్యలను బడ్జెట్‌లో ఆదాయంగా చూపిస్తారని ఆయన అన్నారు.

అదనపు భూమిశిస్తు చట్టం పై సుప్రీంకోర్టు తీర్పువల్ల రైతులకు సుమారుగా ఇవ్వవలసిన కొమ్మును కూడా బడ్జెట్‌లో భూమిశిస్తు కింద ఆదాయంగా చూపెట్టి ఉన్నారని శ్రీ లచ్చన్న విచారం వెలిబుచ్చారు.

పాతరుణాలు తిరిగి కొత్త రుణాలు తీసుకోవడం ప్రభుత్వ విధానంగా కనిపిస్తున్నదని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి నాగిరెడ్డి అన్నారు

ప్రభుత్వమే నిరుద్యోగాన్ని పెంపొందింపచేస్తున్నదని మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎస్. వేమయ్య అన్నారు కొత్త పన్నులను ప్రభుత్వం తలపెడుతున్నదని ఆయన విచారం ప్రకటించారు

వివరితంగా రుణాలు చేయడమే ప్రభుత్వధ్యేయంగా కనిపిస్తున్నందున దీనిని "ప్రణాళిక బడ్జెట్" అని అనకూడదని శ్రీమతి ఆ ఈశ్వరీబాయ్ రిపబ్లికన్ పార్టీ చెప్పారు.

శ్రీ శైలం పౌరాణికుడు ప్రవేశపెట్టిన నిధులు చాలా స్వల్పమని శ్రీ పి. సుబ్బయ్య (మితవాది) అన్నారు

(మిగతా 6వ పేజీలో)

నాల్గవ ప్రణాళికలో ధరలు, వేతనాలపై విస్పష్ట విధానం

ధన్యవాదాల తీర్మానంపై అసెంబ్లీ చర్చలో చలపతిరావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23

ప్రభుత్వోద్యోగులు ఇతర కార్మికులు అదేపనిగా సాగిస్తున్న సమ్మెలకు అస్కారం లేకుండాచేయడానికి ధరలస్థాయిని స్థిరపరచాలని, అందుకుగాను నాలుగవ ప్రణాళికాకాలానికి వేతనాలు— ధరల విధానాన్ని రూపొందించాలని డాక్టర్ టి. చెంచి. ఎస్. చలపతిరావు నేడు అసెంబ్లీలో సూచించారు.

గవర్నరుప్రసంగానికి ధన్యవాదాలు తెలుపే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డాక్టర్ రావు రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధసమస్యలను ప్రజల అనుభవాలదృష్ట్యా విశదీకరించారు.

చేటిచర్చలో ఆహారసమస్య ప్రధాన చర్చాంశంగాఉంది. డాక్టర్ చలపతిరావు. స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి లచ్చన్న ఈ సమస్యను గురించి సమగ్రంగా చర్చించారు. ధాన్యంవేకరణ. పంపిణీ అనేక పంథాలద్వారా సాగడం వల్ల ధరలు పెరిగిపోతున్నాయని డాక్టర్ చలపతిరావు అన్నారు. ఇతర రాష్ట్రాలకు బియ్యం అక్రమ రవాణాను నిరోధించడం కాలాఅవసరమని కూడా ఆయన అన్నారు.

శ్రీ లచ్చన్న సమస్యను మరో దృక్కోణం నుండి పరిశీలించి పంపిణీ విధానాన్ని లోపభూయిష్టంగా పెట్టుకొని దోషం బ్లాక్ మార్కెట్ మీదికి నెట్టుతున్నారని, కంట్రోళ్ళవల్లనే బ్లాక్ మార్కెట్‌కు స్థాయిత్వం వచ్చిందని అన్నారు. అదే పనిగా పన్నులు పెరిగిపోకుండడమే ధరలు పెరుగడానికి కారణమని శ్రీ లచ్చన్న అన్నారు.

ధన్యవాద సమర్పణ తీర్మానాన్ని మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. నరసారెడ్డి బలపరచారు ధరలు పెరుగడానికి కారణాలు కనుగొనడానికి ఒక కమిషన్‌ను నియమించాలని శ్రీ నరసారెడ్డి సూచించారు. సూపర్ బజార్ల వల్ల ధరల సమస్య పరిష్కారం కాదని ఆయన అన్నారు.

శ్రీ చలపతిరావు తన ప్రసంగ సందర్భంలో పట్టణాలు. పల్లెలలో అస్తిపాస్తులు. భూములులేనివారి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని. బంజరు భూముల పంపిణీకి సత్వర చర్యలు గైకొనాలని అన్నారు పట్టణాలలో ఇళ్ళులేని వారికి నివతికల్పించడానికి స్థలాలను చౌకగా కొనడానికి వీలుగా మురికివేటల నిర్మూలనా చట్టాన్ని సవరించాలని ఆయన ఒక ముఖ్యమైన సూచనచేసారు. భూసంస్కరణలు రాష్ట్రంలో పూర్తిగా విఫలమైనాయని చెపుతూ ఈ రంగంలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన నిశితంగా విమర్శించారు

జనరల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు. కాని కూర్చు విజయవాడ నియోజక వర్గంలో చట్టం ప్రకారం తప్పొప్పులు సరిచూసుకోవడానికి తొలి జాబితా ప్రకటన జరగలేదని ఫలితంగా ఎంతో మంది వోటర్ల పేర్లు జాబితాలో లేకుండా పోయాయని వారు వోటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆయన అన్నారు.

శ్రీ చలపతిరావు ప్రసంగం ప్రారంభంలో పీకగ్రీవంగా ఎన్నికైన స్పీకర్

(మిగతా 6వ పేజీలో)

రాష్ట్రపతికి సలహాలు ఇవ్వడానికి స్వతంత్ర వ్యవస్థ అవసరం

రాజ్యసభ చర్చలో పలువురి సూచన

న్యూఢిల్లీ మార్చి 23 (పిటిఐ)

కేంద్ర రాష్ట్ర సంబంధాలు రాజ్యసభలో రాష్ట్రపతిపాలన వెలువడడం ఈరెండూ నేడు రాజ్యసభలో ధన్యవాదాల తీర్మానంపై చర్చలో ప్రస్తావనకు వచ్చిన ముఖ్యాంశాలు

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను వెలకొల్పడంలో గల ఔచిత్యాన్ని ప్రతిపక్ష సభ్యులు నామినేటెడ్ సభ్యులైగా కొందరుకాంగ్రెస్ సభ్యులుకూడా శంకించారు సభ్యులైన సభ్యుడు డాక్టర్ పి.ఎస్. షణ్ముగం రాజ్యాంగంలోని 356వ అర్టికల్‌ను తొలగించాలనిసూచించారు.

శ్రీ ఎ డి మణి అవసర సమయాలలో ముఖ్యమైన అంశాలను గురించి రాష్ట్రపతి పాలనను వెలకొల్పే విషయాన్ని గురించి రాష్ట్రపతికి సలహా ఇవ్వడానికి పిపి కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పూర్వం వ్యర్థీయ బి ఎన్. రావు చేసిన ప్రతిపాదనను పరిశీలించాలని కోరారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణనివారించే అంశాలపై రాష్ట్రపతికి సలహాలు ఇవ్వడానికి ఒక స్వతంత్రమైన వ్యవస్థ ఉండాలని నామినేటెడ్ సభ్యుడు డాక్టర్ జి ఆర్. గాడ్గిల్ సూచించారు

ప్లానింగ్ కమిషన్ పునర్వ్యవస్థీకరణలో టూరిస్టు రవాణా విధానం రూపాయి విలువ తగ్గింపు పాత్ర దిగుమతులు. ఫిరాయింపుల నిషేధం లు హిందీ విచారణ కేంద్ర చట్టంలో ప్రస్తావనకు వచ్చిన ఇతర అంశాలు.

"ANDHRA BHOOMI"
REVISED ADVT. TARIFF
WITH EFFECT FROM 1st APRIL 1967

Casual (upto 349 cms.)	... Rs 3=00 per s. col. cm
Contract (Min 250 cms. 12 months)	... Rs. 2=00
FINANCIAL	
Prospectus, Company Meetings, Chairman's speech Public Notices, Court Notices and Tender Notices	... Rs. 4=00
EAR PANELS (5 cms. x 7½ cms.)	
Casual	... Rs. 20/- per panel
Contract (26panels—12 months)	... Rs. 15/- "
SPECIAL POSITION	
Front page (Min 15 cms. x 2 cols.) (Max. 20 cms x 3 cols.)	... 50% extra (semi solus)
Above editorial (Max 10 cms. x 1 col.)	... 50% extra
Other guaranteed positions	... 25% extra
Front page solus (Max 20 cms x 3 cols.)	100% extra

USUAL SURCHARGE IS LEVIED ON ALL THE ADVERTISEMENTS IN ADDITION TO THE ABOVE RATES.

GT(P)-654 T&L Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం-మార్చి 24

స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర ఫాల్గుణ శుక్ల త్రయోదశి. సాయంత్రం గం. 4-17 నిల వరకు తదుపరి చతుర్థి మఖ మధ్యాహ్నం గం. 12-28 నిల వరకు తర్వాత పుబ్బ వర్జ్యం సాయంత్రం గం: 7-33 నిల నుండి గం. 8-58 నిల వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ క్రీడారంగ సంబంధి విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ. స్త్రీకు లేషన్‌కూ, గృహప్రవేశమందు మార్పులకూ, బంధు మిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధములకూ గృహములు భూములు కొనుగోలు చేయటకూ స్త్రీకు లేషన్‌కూ ప్రయాణములకూ బహిరంగ పత్రికలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి ప్రతి జనపనార స్టాకులు పెరుగుదల హెచ్చును బంగారము, నూనెలు, నూనెగింజలు యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

శుక్రవారం, 24 మార్చి, 67

ఏ నరునకు విత్తముగలదానరుడుబలియుడధిపుడు ధ్యుడతండే
ధీనిధిధన్యుడు, నేర్పరి నానాగుణము కాంచనంబున నిలచున్
—భర్తృహరి

రానున్న సమస్యలకు నాందియైన తాత్కాలికబడ్జెట్

క్రితం రెండు మూడు సంవత్సరాల్లో మన రాష్ట్రం వివిధరంగాల్లో అభ్యున్నతి చెందుతూ ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వ్యయపరిస్థితి మాత్రం క్రమక్రమంగా క్షీణించింది. దీనికి తోడు అదనపు భూమిశిస్తు చట్టాన్ని సుప్రీమ్‌కోర్టు చెల్లనేరదని కొట్టివేయడంతో మూలిగే నక్కపైన తాటికాయ పడినట్లయింది. నాలుగు సంవత్సరాల్లో వసూలు చేయబడిన రూ. 25 కోట్లు అదనపుశిస్తు ఇప్పుడు ప్రభుత్వానికి దక్కకుండా పోయింది.

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తన ఆదాయాన్ని ఏ విధంగా పెంపొందించదలచిందో తెలుసుకోదలచినవారికి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారు గురువారంనాడు శాసనసభలో చేసిన బడ్జెటుప్రసంగం ఆశాభంగాన్ని కలిగించకమానదు.

ఐతే సార్వత్రిక ఎన్నికల కారణంగా మామూలుగా సంవత్సరానికంతటికి ఆదాయ వ్యయ అంచనాలను తయారు చేసే అవకాశం మంత్రివర్గానికి లేకపోయింది. ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెటుప్రతిపాదనలు, వచ్చే నాలుగు మాసాలకు. ఖర్చుపెట్టడానికి అధికారం పొందడానికే ఉద్దేశించబడినవి.

మామూలు రూపంలో బడ్జెటు ప్రవేశపెటినప్పుడు కొత్త పన్నుల ప్రతిపాదన కూడా ఉంటుందని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో తెలియజేశారు. కాని ముఖ్యమంత్రి తమ ప్రసంగపాఠంలోను. ఇతరబడ్జెటుప్రతుల్లోనుపేర్కొన్న అంకెల ప్రకారం, ప్రభుత్వపు ఆర్థికపరిస్థితి ఏమాత్రం సంతృప్తికరంగా లేదని స్పష్టమవుతున్నది.

1966-67 సంవత్సరపు సవరింపుఅంచనాల ప్రకారం ఆదాయం రూ. 177 48 కోట్లు. అంటే మొదటి అంచనాలకంటే, రూ. 3.19 కోట్లు హెచ్చు ఐతే ఖర్చు కూడా అసలు అంచనా రూ 173 93 కంటే రూ. 11 91 కోట్లు పెరిగింది ఇందువల్ల అసలు అంచనాల్లో చూపిన రూ. 30 70 లక్షల మిగులు అదృశ్యమై రూ. 8 41 కోట్లు తరుగు తేలింది.

ఉద్యోగుల కరువు భత్యాన్ని హెచ్చించవలసి ఉండడం నాగార్జునసాగరాన్నికై చేస్తున్న ఋణాలపై కడుతున్న వడ్డీ మూలంగాను, అనావృష్టి మూలంగా ప్రారంభించిన సహాయక కార్యక్రమాల మూలంగాను ఖర్చు పెరిగిపోతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పైగా పెట్టుబడి పద్దు క్రింద ఖర్చు అసలు అంచనాల కంటే సవరింపు అంచనాల ప్రకారం పదికోట్లు హెచ్చింది. కాని ప్రజలవద్ద నుంచి సేకరించిన రుణాలు అనుకున్న దానికంటే తక్కువగా వచ్చాయి. చిన్న మొత్తాల పొదుపు క్రింద రూ. 3 కోట్లు వస్తాయనుకుంటే రూ.1.50 కోట్లు మాత్రమే వచ్చాయి.

ఈ పరిస్థితి ప్రభావం ప్రభుత్వం రిజర్వు బ్యాంకునుంచి ఓవర్ డ్రాఫ్ట్ ఖాతాన పొందిన నిధులు బాగా పెరిగిపోయి, చివరికి పాత బకాయిలను చెల్లించనిదే, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం ముందు ఏమాత్రముండదనీ ప్రభుత్వపు బిల్లులను నిరాకరించవలసి ఉంటుందని రిజర్వుబ్యాంకు చెప్పవలసివచ్చింది ఈపరిస్థితిని తప్పించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి మొత్తం 44 35 కోట్లు తాత్కాలిక ఋణం తీసుకున్నది. దీనితో రిజర్వు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తం 1966-67 అంతానికి రూ. 54.48 కోట్ల నుంచి రూ 27 41 కోట్లకు తగ్గింది.

మరికొంత ఋణం కేంద్రం ఇచ్చేట్లయితే పై బాకీని పూర్తిగా రద్దు చేయవచ్చునని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఈ ఋణం లభ్యమవుతుందో కాదో తెలిసినప్పుడే, 67-68 లో ప్రణాళిక కార్యక్రమాలపై ఎంత ఖర్చు చేయగలదో ప్రభుత్వం నిర్ణయించుకోగలుగుతుంది. ఇది ఇంకా తేలలేదు కనుక ప్రణాళికా పథకాలకు ఖర్చును పూర్తిగా తగ్గించి రూ 70 26 కోట్లకు కుదించేశారు. అంటే అన్ని రంగాల్లోను అభివృద్ధి శూన్యంగా ఉంటుంది. రాష్ట్ర ఆర్థికాభ్యున్నతికి ప్రధానమైన నీటిపారుదల, విద్యుత్తులకు కేటాయింపులు ఈ సంవత్సరంకన్న వచ్చే సంవత్సరం చాలా తక్కువగా ఉంటాయి

ఆదాయ వ్యయాల్లో నున్న రూ. 2.71 లోటును, పరిపాలనా వ్యయంలో పొదుపు ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వ ముద్దేశిస్తున్నది. తీసుకోదలచిన వ్యయకర్తన చర్యలను కూడా ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ నూతన ఆర్థిక సంవత్సరపు ప్రాంగణంలో నిలుచుని అనిశ్చిత భవిష్యత్తు నెదుర్కొంటున్నది

భావిలో నూతన ఆదాయ మార్గాలను సమకూర్చుకునే ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. ఇదంతా నిస్సందేహం కాని దీనికికూడా పరిధులు లేకపోలేదు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థలో పెద్దపెట్టున మార్పులు రావలసి ఉంటుంది. ముందు రోజుల్లో భూమిశిస్తుపైనే ఆధారపడడం సాధ్యంకాదు. మద్రాసు మహారాష్ట్ర మండలాలతో వాణిజ్యసంకాలు, విద్యుత్తు వగైరాల పైనను ఎక్సైజుపన్నులద్వారాను ఇతోధికమైన ఆదాయాలను సృష్టించుకోవలసిన అవసరమెంతైనా ఉంది. పన్ను వసూళ్ల యంత్రాంగాన్ని బాగా కట్టుదిట్టం చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. కాని ఇలాంటి కృతనిశ్చయాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటిస్తూనే ఉంది. ఐనా బకాయిలు బాగా పెరుగుతూనే ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం కూడా, వ్యవసాయంపైనే ప్రధానంగా ఆధారపడిన ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలవిషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంటుంది. ఈ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు మార్పు చెందేవరకు రాష్ట్రప్రణాళికల కోసం ముఖ్యంగా, నాగార్జునసాగరం, శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టులు సత్వరంగా పూర్తికావడానికి పెద్దపెట్టున నిధులతో తోడ్పడకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అసంతృప్తికరంగా ఉండక తప్పదు.

రాష్ట్ర తాత్కాలికబడ్జెట్ ప్రతిపాదన

(1వ పేజీ తరువాయి)

కాలానికి అంటే 1967ఏప్రిల్ 1వ తేదీ నుండి 1967జూలై అఖరువరకు "వోట్ ఆన్ అకౌంట్" పొందడంకోసం ఇది ఉద్దేశించబడింది ఈఖర్చులనుబట్టి ఉన్న వార్షికఆర్థిక నివేదికలోచూపినఆదాయ వ్యయ అంచనాలు ప్రమాణపత్రం రేట్ పైన. ఇతరఆదాయం వసూళ్ల పైన. అప్పుడున్న సిబ్బంది వగైరాలను నిర్వహించేదుకు అవసరమైన నిధుల కొనసాగింపుకు అవసరమైన నిధుల పైన ఆధారపడినట్టివి ప్రస్తుత బడ్జెటులో ప్రతిపన్నులకుగాని ఖర్చులకుగాని ప్రతిపాదన లేనిలేవు అని ఈసభ మళ్ళీ సమావేశమైనపుడు మామూలు బడ్జెటుతోపాటు సమర్పించబడతాయి

"మొదట 1965-66 లెక్కలలోను, 1966 67 సవరించిన అంచనాలలోను ద్యోతకమయ్యే రాష్ట్రఆర్థిక పరిస్థితిని స్థూలంగా మూ చించి అటుతరువాత 1967-68 బడ్జెటు అంచనాలను వివరిస్తాను.

1965-66 లెక్కలు

ఈసంవత్సరం రెవిన్యూ వసూళ్ళు రూ 151 79కోట్లు కాగా రెవిన్యూ ఖాతాపై వ్యయం రూ 159.57కోట్లు ఈవిధంగా రూ. 7.77కోట్లలోటు కనిపించింది పెట్టుబడి వినియోగంక్రింద రూ 68.67 కోట్లుకాగా ప్రజాఋణం డిపాజిట్లు, అప్పులు అడ్వాన్సులు మొదలైనవాటి లావాదేవీల మూలంగా రూ 71 93 కోట్ల నికర రాబడులు లభించినై: ఆ విధంగారూ. 6 13 కోట్ల నగదు నిల్వతో ప్రారంభమైన సంవత్సరం రూ 1 61 కోట్లు నగదునిల్వతో అంతమైంది. ఈ రూ. 1.61 కోట్లు భారత ప్రభుత్వం నుండి పొందిన 10 కోట్ల రూపాయల తాత్కాలిక ఋణాన్ని. రిజర్వు బ్యాంకు ఖాతాలో వున్న రూ. 44.48 కోట్ల నిల్వ బాకీని లెక్కలోకి తీసుకొన్నాక వచ్చినట్టివి ఈ మొత్తాలు పోటింగ్ ఋణం శీర్షిక క్రింద చేర్చబడినై,

సవరించిన అంచనాలు

"రెవిన్యూ వసూళ్లు మొదట రూ. 174.24 కోట్లుగా అంచనావేయబడగా ఇప్పుడవి రూ. 177 43 కోట్లు కాగలవని భావించబడుతున్నది. రెవిన్యూ వ్యయం బడ్జెటులో రూ. 173.93 కోట్లుగా చూపగా సవరించిన అంచనాలలో అది రూ. 135 84 కోట్లకు పెరిగింది. దీనివల్ల రూ. 8,41 కోట్ల లోటు ఏర్పడుతుంది, దీనికి ప్రధానంగా సంవత్సరారంభంలోను, 1967జనవరి నుండి మరొకసారి కరువు భత్యం పెంచడం. నాగార్జునసాగరు ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చిన ఋణాలపై వడ్డీ బకాయిచెల్లించడం, వర్షాభావంవల్ల గతసంవత్సరంతీసుకొన్న సహాయ చర్యలకైన వ్యయం కారణాలు. రాష్ట్ర ఆర్థికమంత్రాలు, బంట్లపన్నులు అమ్మకపుపన్ను, కేంద్ర పన్నుల రాబడులు అధికమైనందున పై వ్యయం కొంతవరకు సమసి పోయింది.

1966-67 బడ్జెటు అంచనాలలో పెట్టుబడి వినియోగానికి రూ. 39.98 కోట్లు కేటాయించబడినది. సవరించిన అంచనాలలో అది రూ. 49 21కోట్లకు పెరగగలదని భావించబడుతున్నది.

"బహిరంగ ఋణాలమూలంగా రూ 9 50 కోట్లుచిన్న మొత్తాలపొదుపువల్ల రూ. 3 కోట్లు, నికరంగా లభించగలవని మొదట అంచనా వేయబడగా ఇప్పుడవి రూ. 8.23 కోట్లు, రూ. 1.60 కోట్లు అయినై. డిపాజిట్లు. అప్పులు అడ్వాన్సులు మొదలైనపాటి లావాదేవీలవల్ల నికరంగా రూ. 18 86 కోట్లు ఖర్చు కాగలవని భావించ బడుతున్నది

1966 మార్చి అఖరున కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన రూ. 10 కోట్ల ఋణం గురించి గదివరకే ప్రస్తావించి వున్నాను. 1966జూన్ అఖరున కేంద్రం మళ్ళీ రూ 34 35కోట్ల తాత్కాలిక ఋణం అందజేసింది. దానితో మనం ఆనాటికున్న రిజర్వు బ్యాంకు వోవర్ డ్రాఫ్టును తీర్చుకోగలిగాం ఆ విధంగా కేంద్రం అచ్చిన తాత్కాలిక సహాయం రూ 44.35కోట్లు అయింది. అందులో యీ నడు రూ. 13.35 కోటు తిరిగి చెల్లించాం. మిగిలిన రూ 31 కోట్ల మొత్తాన్ని రానున్న నాలుగు సంవత్సరాలలో వాయిదాలపై తీర్చవలసి వున్నది. రూ. 54 48కోట్లనిల్వబాకీలో ప్రారంభమైన 1966-67 సంవత్సరం రూ 27.41 కోట్ల నిల్వ బాకీలో అంతంకాగలదని కూడా చెబుతున్నది కేంద్రం తాత్కాలికంగా ఇచ్చిన ఋణాలే యీ అభివృద్ధికి ముఖ్య కారణం

1967 మార్చిఆఖరునాటికి తరుగులో ఉన్న నగదు నిల్వను పూర్తి నష్టపోటుదుకు బిలుగా మరి కొంత సొమ్ము అప్పుగా ఇవ్వవలసిందని మన కేంద్రాన్ని కోరాం దీనివల్ల బడ్జెటుసంవత్సరాన్ని మిగులు తరుగులేని లెకుండా ప్రారంభించుకోవచ్చు రిజర్వు బ్యాంక్ వోవర్ డ్రాఫ్టు పునర్విషయంలో అనుకూలమైన పైఖరి ముందుగా జరగేయటం అవసరమైతుంది సాధన సదుపాయాల అడ్వాన్సు నిర్వాహకటీఋణాలరూపంలో కలుగజేయబడే బ్యాంకింగు సదుపాయాలపట్ల రిజర్వుబ్యాంకు కొంతఉదారవైఖరి అవలంభిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించబడ్డ పరిమితులకంటే ఎక్కువ మొత్తాన్ని తిరుకోవటానికివీలు లేదనీ. ఏ రాష్ట్రమైనా ఇకముందు అవిధంగా తినికున్న ట్లయితే బ్యాంకు చెల్లింపులను నిరాకరిస్తే అవకాశం ఉన్నదని ఇప్పుడు తెలియజేశారు.

1967-68 అంచనాలు

ఇక 1967-68సంవత్సరానికి బడ్జెటు అంచనాలను గురించి స్థూలంగా వివరిస్తాను,

"ఈ సంవత్సరం మొత్తం రెవిన్యూ వసూళ్ళు రూ. 179.40 కోట్ల వరకు ఉండవచ్చునని ఆశిస్తున్నాం. ఇందులో మామూలు రెవిన్యూ రూ. 174.90 కోట్లు. ప్రణాళికా పథకాలకోసం ఆశిస్తున్న కేంద్రగ్రాంటు రు. 4.50 కోట్లు చేరిఉంటాయి

"ఈ వ్యత్యాసాలకు గల కారణాలను గురించి ఆర్థికశాఖ కార్యదర్శి సవివరంగా తమ వివరణలో తెలియజేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ అదనపు భూమిశిస్తు చట్టం విషయంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును గురించి ఈ సందర్భంలో ప్రస్తావించదలుస్తున్నాను. ఈ తీర్పు ఫలితంగా 1967-68లో భూమిశిస్తు వసూళ్లు చాలపరకు తగ్గే అవకాశంఉంది,

"సవరించిన అంచనాలో రూ. 185 84కోట్ల వినియోగానికి కేటాయింపు ఉండగా వచ్చే సంవత్సరం ఖర్చు అంచనాలో రూ. 182.11 కోట్ల మొత్తం మాత్రమే ఉంది. ఆయాపద్దుల క్రింద తేడాలు ఆర్థికశాఖ కార్యదర్శి వివరణలో వివరించబడినై. ఈ రూ. 3.73 కోట్ల తగ్గుదలకు స్థూలంగా ఈ దిగువ తెలిపిన లావాదేవీలే కారణం:-

(1) రాష్ట్ర ఆదాయానికి ఖర్చు వ్రాయబడే ప్రభుత్వోద్యోగులకు, స్థానికసంస్థల ఉద్యోగులకు ఇచ్చేకరువు భత్యం పెంచడంమూలంగా రూ. 10 కోట్లు కేటాయించబడినై. అయితే సవరించిన అంచనాలోఉన్న అంచనా ఖర్చు రూ.2 00 కోట్లుమాత్రమే. అదనపు ఖర్చు 8కోట్లు

(2) వచ్చే సంవత్సరం కేంద్ర ప్రతిపాదిత పథకాలలో సహాయ వ్యయంలో రెవిన్యూభాగం. సవరించిన అంచనాలలో రూ. 20 13 కోట్లు ఉండగా దీనిని రూ. 13 45 కోట్లకు తగ్గించడం జరిగింది అవిధంగా మిగిలిన మొత్తం 6 కోట్ల 68 లక్షలు.

(3) నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై వడ్డీ బకాయిల మూలంగా రూ 7 45 కోట్ల ఖర్చుకోసం సవరించిన అంచనాలలో కేటాయింపు జరిగింది. ఇది వచ్చే సంవత్సరం బడ్జెటునుండి తినివేయబడింది. ఆవిధంగా ఖర్చుకాని మొత్తం 7 కోట్ల 45 లక్షలు.

(4, ఇతరపద్దులక్రింద వ్యత్యాసాలు 2కోట్ల 40 లక్షలు.

రెవిన్యూఖాతా లావాదేవీల మూలముగా 1967-68లో రూ. 2 71కోట్లు తరుగు రాగలదని భావిస్తున్నాం

ప్రణాళికా పథకాలకే ప్రాముఖ్యంగా సంబంధించి ఉండే పెట్టుబడి వినియోగం కోసం రూ 33.77 కోట్ల కేటాయింపు జరిగింది.

రుణాలు, పొదుపు

వచ్చే సంవత్సరం మార్కెటు పరిస్థితులలో కొంత అభివృద్ధి కనిపించవచ్చునని తలంచబడుతున్నది. బహిరంగ ఋణం క్రింద రూ 12 65కోట్లు. రాష్ట్రప్రణాళికకోసం కేంద్ర ఋణసహాయంక్రింద రూ 45 94 కోట్లు సమకూర్చి తీసికొనవడం జరిగింది. అదే విధంగా చిన్న మొత్తాల పొదుపు విషయంలో శీఘ్రంగా కృషి జరిపి రాష్ట్ర ఖజానాకు రూ 4కోట్లు సమకూరే విధంగా పనులు జరుపు అధికంచేయవలసిఉంది

డిపాజిట్లు ఋణాలు వగైరా వాటి క్రింద 1967 68లో నికరంగా రూ. 28.26 కోట్లు ఖర్చుఅవుతాయని అంచనా వేయబడుతున్నది

ఇప్పుడు అనుకున్న దాని ప్రకారం 1967-68లో మొత్తంమీద ఆదాయ వ్యయాల పరిస్థితిని బట్టిచూస్తే రూ 2.16 కోట్లు లోటు ఉంటుంది. ఈలోటును పొదుపుచర్యల ద్వారా ముఖ్యంగా అభివృద్ధికి సంబంధించిన వ్యయంలో పొదుపుచేసి భర్తీచేయాలి

ప్రణాళికా వినియోగం

అత్యవసర అభివృద్ధి కార్యక్రమాలనూ లక్ష్యం కాగల ఆదాయ వనరులనూ పరిశీలించిన మీదట రాష్ట్రానాలుగవ పంచవర్ష ప్రణాళిక పరిణామాన్ని రూ. 522 కోట్లకు నిర్ణయించటం జరిగింది కేంద్ర ప్రభుత్వ సహాయం రూ. 280 కోట్లు ఉంటుందనీ ప్రస్తుత మిగుళ్లు కొంతవన్నులు అప్పులు చిన్న మొత్తాల పొదుపు వగైరా వాటి ద్వారా రాష్ట్రప్రభుత్వం రూ. 242 కోట్లు సేకరించగలదనే ఉద్దేశంలో ఇది రూపొందించడం జరిగింది. ప్రభుత్వోద్యోగుల, స్థానిక సంస్థలు పబ్లిక్ సంస్థలు వగైరా వాటి ఉద్యోగుల కరువుభత్యంలో ఇటీవల జరిగిన పెరుగుదలమూలంగా రాష్ట్ర ప్రణాళిక వనరులలో సుమారు రూ 55 కోట్లు తగ్గుతాయి.

ప్రస్తుత ప్రణాళికాపరిణామాన్ని రూ. 522 కోట్లనుండి తగ్గింపు చేసే సమస్యేలేదు. కనుక రాష్ట్రం సమకూర్చుకోవలసిన రూ. 242 కోట్ల మొత్తాన్ని ఎట్టి పరిస్థితులలోనైనా సమకూర్చుకొనేందుకు చర్య తీసుకోవలసివున్నది

మొదట రూపొందించిన 1966-67 వార్షిక ప్రణాళికలో రూ. 79 25 కోట్ల మొత్తం కేటాయించబడింది. కాని నాగార్జునసాగరు ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి పథకాలు మొదలైన వాటిపై అదనపు వినియోగాన్ని చేర్చడం కోసం పై మొత్తం రూ. 94 38 కోట్లకు సవరించబడింది. బహుశా రూ. 61.25 కోట్ల మేరకు కేంద్రసహాయం లభించవచ్చు. 1967-68కు సంబంధించి. ప్రస్తుత సూచనల ప్రకారం కేంద్రసహాయం రూ. 50 కోట్లకు మాత్రమే పరిమితమైవుంటుంది. రాష్ట్ర రంగంలోని వనరు సంవత్సరం అఖరున వోవర్ డ్రాఫ్టు తీర్చడం కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చే సహాయంపై ఆధారపడి ఉంటాయి. ఈ విషయం పరిష్కార మయ్యేలోగా ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వుండటంవల్ల 1967-68 వార్షిక ప్రణాళికలో నీటిపారుదల. విద్యుచ్ఛక్తి పథకాలపై వినియోగానికి ప్రస్తుత సంవత్సరానికి మొదట రూపొందించిన ప్రణాళికలలో కేటాయించిన మొత్తాన్నే ఏర్పాటు చేయాలని. ఇతర పథకాలకు 1966-67 కు మొదట అనుకున్న ప్రణాళికలోచేసిన కేటాయింపులో 75 శాతం చొప్పున ఏర్పాటు చేయాలని నిశ్చయించబడింది. ప్రస్తుత సంవత్సరానికి, వచ్చే సంవత్సరానికి ఆయారంగాలకు సంబంధించిన కేటాయింపులు ఈ క్రింది విధంగావున్నాయి.

సాటుగవ పంచవర్ష ప్రణాళికలో ముఖ్యంగా ఈ బడ్జెటు సంవత్సరంలో ఖర్చు బాగా పొదుపుచేయడం తప్పనిసరి అయింది. ఖర్చులను అదుపులో ఉంచేందుకు సాధ్యమైనంతోట పొదుపు చేసేందుకు అనేక చర్యలు ప్రవేశపెట్టబడుతున్నాయి. ఆ చర్యలలో కొన్నిటిని ఇక్కడ పేర్కొంటాను:-

1) పరిపాలన ఖర్చులలో 10 శాతం తగ్గింపు చేయాలని సంకల్పించబడింది

2) క్రొత్త ఖర్చులన్నీ నివారించబడతాయి

3) భర్తీచేయని ఉద్యోగాలన్నిటి గురించి, వివిధశాఖలలో ఇటీవలి సంవత్సరాలలో మంజూరుచేయబడిన తాత్కాలిక ఉద్యోగాలనుగురించి జాగ్రత్తగా పరిశీలనజరిపి వాటిని ఎంతమేరకు తగ్గించడం సాధ్యమో తనుగొనబడుతుంది

(4) అదేవిధంగా వాహనాలు సరంజామా మొదలైనవాటి కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ మరింత జాగ్రత్తగా పరిశీలించబడతాయి.

(5) పబ్లిక్ పరిక్షల నీటిపారుదల వగైరా శాఖలలోని సిబ్బంది సామాన్యాన్ని కొన్ని సంవత్సరాల క్రిందట అప్పటిధరల ప్రకారం పనినిబట్టి నిర్ణయించడం జరిగింది. నిర్మాణాలకయ్యే ఖర్చు ఇటీవల సంవత్సరాలలో ఎంతగానో పెరగగా ఒక సర్కిలుకులేదా డివిజనుకు అప్పజెప్పినపని అదే దామాషాలో సవరింపబడలేదు. అందుచేత ఈ విషయాన్ని సమీక్షించి క్రొత్తప్రమాణాన్ని నిర్ణయించడానికి సంకల్పించబడింది

(6) ఇక ముందు నిర్మించబోయే క్రొత్తభవనాలకు చవకగానూ పొదుపుగానూ వుండే డిజైన్లు రూపొందించవలసిందిగా చీఫ్ ఇంజనీర్లను కోరడం జరిగింది

(7) ఏవో తప్పనిసరి అయిన సందర్భాలలోతప్ప, భవనాల నిర్వహణ పని ఒక సంవత్సరంపాటు నిలిపి వేయబడింది

(8) జిల్లాస్థాయిలో నిధుల కేటాయింపుమీద ప్రస్తుతం "ప్రీఆడిట్" జరగడంలేదు ఖర్చు ఏపనులలోను బడ్జెటులో మంజూరైన మొత్తానికి మించకుండా ఉండేలట్లు చూసేనిమిత్తం, జిల్లాబడ్జెట్ల పద్ధతిని. జిల్లాలకు కేటాయించిన మొత్తాలలో జిల్లా ట్రెజరీ ఆఫీసరుచే కట్టుదిట్టమైన తనిఖీని ప్రవేశపెట్టడానికి సంకల్పించబడింది

ఇవిగాక, వస్తువులసమాలు చేయడానికి, ఋణాలు, అడ్వాన్సులు కాబట్టడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ చర్యలన్నింటిమూలంగా మన ఆర్థికస్థితి ఎంతగానో అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నాము.

సహకారానికై విజ్ఞప్తి

మన దేశం ఇప్పుడు క్లిష్ట పరిస్థితిలో వుంది. మనలను ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంకోసం తక్షణమే ఏకోన్ముఖ కృషిసల్పడం ఎంతైనా అవసరం. అయితే మన ప్రయత్నాలఅయ ప్రదం కావడమన్నది గౌరవ సభ్యులు అన్నివర్గాల ప్రజలు అందజేసే సహకారంపై ఆధారపడివుంటుంది ఇదివరకటి లాగే ప్రభుత్వానికి అన్ని వైపులనుంచి హృదయపూర్వక సహకారం లభించగలదని విశ్వసిస్తున్నాను. ముఖ్యమైన సమస్త సమస్యలపైనా సాధ్యమైన పక్షల సందర్భాలలోను మీ అందరిఅభిప్రాయాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం కృషి చేయగలదని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

(కోట్లరూపాయలు)

	1966-67 కు ప్రణాళికా వినియోగం మొదట కేటాయించినది.	1966-67 కు ప్రణాళికా వినియోగం సవరించిన ప్రకారం.	1967 68 ప్రణాళికా వినియోగం
1. వ్యవసాయం. వళుసంవర్ధన మత్స్య పరిశ్రమ. సమాజాభివృద్ధి చిన్నతరహా నీటి పారుదల	17.73	19 28	13 15
2. నీటి పారుదల	13 25	22 26	13 55
3. విద్యుచ్ఛక్తి	32 00	37 50	32 00
4. గనులు పరిశ్రమలు	3 00	2.97	2 18
5. రవాణా. కమ్యూనికేషను	4 16	3 16	2 37
6 విద్య	3 37	3 21	2 53
7. వైద్యం ప్రజారోగ్యం గృహనిర్మాణం. వివిధ సంక్షేమ పథకాలు వగైరా	5 74	6 00	4 48
మొత్తం	79 25	94 38	70 26

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి క్రింద ప్రధాన పద్దులు

నీటి పారుదలకు కేటాయింపులు (కోటి రూపాయిలలో)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు	(8,50)
పోచంపాడు ప్రాజెక్టు	(1.20)
తుంగభద్ర ఎగువ కాల్వ	(0,71)
పంపా రిజర్వాయరు	(0.27)
నల్లవాగు ప్రాజెక్టు	(0,25)
పట్టిగడ్డ ప్రాజెక్టు	(0.25)
తాండవ రిజర్వాయరు	(0 60)
కనుపూరి కాల్వ పథకం	(0,20)
లంక పాగరు ప్రాజెక్టు	(0,20)

విద్యుచ్ఛక్తికి కేటాయింపులు (కోట్ల రూపాయిలలో)

ఎగువసీలేరుజలవిద్యుత్ పథకం	(1.45)
శ్రీశైలం జలవిద్యుత్‌పథకం	(4,20)
బలిమెల డాం	(2,79)

వీటితోడు విద్యుచ్ఛక్తి బోర్డు, కొత్తగూడెం థర్మల్ పథకం, రామగుండం థర్మల్ పథకం, దిగువ సీలేరు జల విద్యుత్ పథకాలను నిర్వహిస్తున్నది

పొదుపు చర్యలు

నేను ఇంతకుముందే పేర్కొన్నట్లు

వియత్నామ్ యుద్ధ వ్యాప్తే గువామ్ చర్చల ప్రధాన లక్ష్యం

అమెరికాపై చైనా విమర్శ

హాంకాంగ్, మార్చి 23 (ఎపిపి) గువామ్‌లో అమెరికా దక్షిణ వియత్నామ్ ప్రభుత్వాధి నేతల సమావేశం "కేవలం యుద్ధ సమావేశం" మాత్రమే అని చైనా విమర్శించింది. ఉత్తరవియత్నామ్‌పై బాంబుదాడులను ఉధృతం చేయాలనీ ఇండోచైనా ఆంతటికీ యుద్ధాన్ని వ్యాపింప చేయాలనే దక్షిణ వియత్నామ్ ప్రధానికావోకీవాదాన్ని అమెరికా అధ్యక్షుడు అంగీకరించారని చైనా ఆరోపించింది.

వియత్నామ్ యుద్ధ వ్యూహాలను గురించి అధ్యక్షుడు జాన్సన్ తనసలహాదారులతో చర్చించారని పత్రిక వియత్నామ్‌లోని అమెరికన్ బలాలు ప్రధాన సేనాని జనరల్ వెస్ట్‌మోర్లాండ్ అదనపు బలాలను అడిగి పూర్తి అధికారాన్ని ఇచ్చారని ఆరోపించింది.

ప్రజావాణి

సహకార సంస్థల సిబ్బంది సమస్యలు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్‌లో 20000 వరకు సహకార సంఘములున్నవి. ఇవిపిల్లింగు సంఘములు వ్యవసాయ పరపతి అర్బన్ బ్యాంకులు చేనేతలాంటి కాలనైజేషన్ ఇండస్ట్రియల్ మార్కెటింగు మోటారు ట్రాన్స్‌పోర్టుమున్నగునవి కీలి అన్నింటి ఆయాస సమాజ అధ్యక్షులుబోర్డు వారిఅనుమతితో సిబ్బందిని నియమించుకు ఈ సిబ్బంది అవిరళకృషి సమర్థత యోగ్యతలపై సంఘముల పురోభివృద్ధి ఆధారపడి యుండును. తగిన యోగ్యతలుగల యిట్టి సిబ్బందికి అనేక సందర్భములలో జీతములో సర్దుబాటు చేస్తూ ఉన్నప్పుడుగాని గవర్నమెంటు వారు జారీచేయు ఉర్డర్లననుసరించి కరువుభత్యముగాని రిటైరుఅయినపుడు పెన్షన్ సౌకర్యముగానిలేవు

ప్రభుత్వసిబ్బందికి జీవితావసరవస్తువులను చౌకధరలకు సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము సహకార వినిమయ సంఘములను యేర్పరచింది. సహకార సంస్థలలో పనిచేయుఉద్యోగులు తమకు కావలసిన ఆహార వస్తువులను వీటి ద్వారా పొందుటకు వీలులేకున్నది. సహకారశాఖలో పనిచేయు ఉద్యోగులకు యీ స్టోర్సులో లభిస్తున్న సౌకర్యములు అదేశాఖ క్రింద పనిచేసే సంస్థల సిబ్బందికి అందకపోవుట విచారకరం.

సిబ్బందికృషి వలన అనేక సంఘములు అధికలాభములనుఆర్జించినప్పటికీ బోనసు యిచ్చుటకు సంఘముల ప్రెసిడెంట్లకు గాని. సంఘము బోర్డుకుగాని అధికారము లేదు. డిప్యూటీ రిజిస్ట్రారు బోనసు బైలా రిజిస్టరు చేయవలసి వున్నది. ఏ సంవత్సరములు తక్కువ లేకుండా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిన పిదప యేదో ఒక సాకుతో బైలా రిజిస్టరు చేయుటకు వీలులేదనియు. రెండు నెలల బోనసు బదులు 15 రోజుల బోనసుకు మాత్రమే ప్రత

'గవర్నర్ ప్రసంగాన్ని సభాపతి చదవడం క్రమవిరుద్ధం కాదు'

ప్రతిపక్షసభ్యుల అభ్యంతరాలపై అసెంబ్లీలో స్పీకర్ రూలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 23

గవర్నర్ సభకు హాజరుకాని సందర్భంలో ఆయన ప్రసంగాన్ని సభాపతి చదవడం "చట్టవిరుద్ధం" లేక "క్రమవిరుద్ధం" కాదని స్పీకర్ శ్రీ బి. వినుకొండ్లారెడ్డి నేడు అసెంబ్లీలో రూలింగ్ ఇచ్చారు.

"పార్లమెంటు శాసనాలకు అది కొంత భిన్నమైనప్పటికీ సభా కార్యక్రమ నిర్వహణకు భంగకరమైనదని కూడా స్పీకర్ తమ రూలింగ్‌లో పేర్కొన్నారు.

రాజ్యాంగంలో పొందు పరచినట్లు గవర్నర్ ప్రసంగంతో సభా కార్యక్రమం ఆరంభం కాలేదు కాబట్టి సమావేశాల నిర్వహణ చట్ట సమ్మతమేనా అనే విషయంపై రెండవసారి నేడు గంటన్నర సేపు చర్చ జరిగిన అనంతరం స్పీకర్ పైవిధంగా రూలింగ్ ఇచ్చారు

నేటి ఉదయం అసెంబ్లీ సమావేశం కాగానే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆ విషయంపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకు వచ్చారు.

తమ ప్రసంగాన్ని చదవవలసిందిగా స్పీకరును గవర్నర్ కోరడం ఉచితం కాదని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు.

గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు ఆ పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకురావచ్చని శ్రీ గోపాలకృష్ణయ్యకు స్పీకర్ సూచించారు.

గవర్నర్ ప్రసంగం విషయంపై రాజ్యాంగంలో నిర్దేశించిన పద్ధతిని అనుసరించలేదు కాబట్టి సమావేశాలు ఆరంభం కానట్లేనని కొంతమంది సభ్యులు అన్నారు. సమావేశాలను గవర్నర్ వర్చాటుచేసారంటేనే సమావేశాలు ఆరంభమైనట్టని దానికి స్పీకర్ సమాధానమిచ్చారు.

అది సరికాదని మార్క్సిస్టు కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ టి. జగిరెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంతోటే సమావేశాలు ఆరంభమవుతాయి. గవర్నర్ ప్రసంగించలేదు కాబట్టి సమావేశాలు ఆరంభం కానట్లేనని ఆయన అన్నారు.

ఈ నెల 21వ తేదీన కూడా సమావేశం జరిగింది అ నాడు సంతాప తీర్మానాన్ని కూడా సభ ఆమోదించింది అన్నదే పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకు రావలసి ఉన్నది

ఏదైనా పొరపాటు జరిగితే ఎప్పుడైనా ఆ విషయాన్ని తెలియచేయవచ్చు. క్రమ విరుద్ధమైనదని ఒకటి జరిగినట్లు స్పీకర్ అంగీకరిస్తే దానిని సరిదిద్దవచ్చని స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న అన్నారు

ఏ కారణంవల్లనైనా సభకు గవర్నర్ హాజరుకాలేనప్పుడు ఆ యన ప్రసంగాన్ని చదివే అధికారం మరొకరికి రాష్ట్రపతి ఇవ్వాలని రాజ్యాంగంపై కామన్ వ్యాఖ్యానంలోని కొన్ని భాగాలు చదువుతూ శ్రీ లచ్చన్న చెప్పారు గవర్నర్ మాత్రం తనకు కాగా ఆ అధికారం ఇవ్వలేదు

ఇక్కడ జరిగింది మాత్రం క్రమవిరుద్ధమైనదే ననడం సమంజసం. అయితే సంక్షోభం నివృత్తి చేసుకోవడానికి అడ్వకేట్ జనరల్ ను పిలిపించి ఆయన అభిప్రాయం తెలుసుకోవచ్చు.

1952వ సంవత్సరంలో బీహార్ శాసనసభ సమావేశానికి గవర్నర్ హాజరు కానప్పుడు ఆయన ప్రసంగాన్ని చదివే అధికారం స్పీకర్‌కు రాష్ట్రపతి ఇచ్చారా అని శ్రీ జగిరెడ్డి ప్రశ్నించారు.

గవర్నర్ స్వయంగా సభకు హాజరు కావడం ముఖ్యంకాదు అసలు ముఖ్యమైనదల్లా గవర్నర్ చేయవలసిన ప్రసంగాన్ని సభలో చదవడం అంతే తప్ప గవర్నర్ స్వయంగా వచ్చి ప్రసంగించాలని కాని ఆ ప్రసంగాన్ని గవర్నర్ ఒక్కరే చదవాలని కాని ఎక్కడాలేదని ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు

బ్రిటన్‌లో కూడా రాష్ట్రాధిపతిపార్లమెంటుకు హాజరు కాలేనప్పుడు వారి ప్రసంగాన్ని సభాపతి చదువుతారు ఆ ప్రసంగాన్ని ప్రధాని సిద్ధపరుస్తారు ఇక్కడ అనుసరించిన పద్ధతిలో తప్పు లేదని మంత్రులు శ్రీయుతులు వి. బి. రాజు కొండా లక్ష్మణ్ కూడా అన్నారు

అడ్వకేట్ జనరల్ ను పిలిచి ఆయన అభిప్రాయం అడగాలని శ్రీ బుచ్చి అప్పారావు (స్వతంత్ర తదితర పక్షాలు కోరగా అస్పీకర్ క్షమనీ దానికోసం పరిస్థితి వాయిదా వేయవలసిన పనిలేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

విధ్వంసక చర్యలపల్ల జరిగిన రైలుప్రమాదాలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23 (పి టి ఐ)

1966 సంవత్సరంలో విధ్వంసక చర్యలవల్ల పన్నెండు ప్రమాదాలు సంభవించినట్లు రైల్వేలమంత్రి శ్రీ సి. ఎమ్ పుణాచా నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

ఇందులో ఏడుసంఘటనలు, నార్త్ ఈస్ట్ ఫ్రాంటీర్ రైల్వేలో జరిగినవని వివరించారు.

ఏడు కేసులలో దర్యాప్తుపూర్తయినా ఐదుగురు కాలురతో సహా 30 మందిని అరెస్టు చేసారు వారిపై కోర్టులలో కేసులు పెట్టారు

ఖిలాయ్‌లో తయారైన రైలు పట్టాలు ఉండవలసినంత బాగా లేవనే ఆరోపణ నిజం కాదని శ్రీ పుణాచా స్పష్టం చేసారు. రైలు పట్టాలకు ఉపయోగిస్తున్న ఉక్కు మంచిదేనని ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూషన్ వారి ప్రమాణాలకు ఇది సరిపోతున్నదనీ ఆయన తెలియ జేశారు.

ప్రభుత్వానికి తెలిసినంతలో విధ్వంసక చర్యల వెనుక విదేశీ పక్షంవారు లేరని శ్రీ పుణాచా శ్రీ నిరేన్ ఘోష్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సిబ్బందిని ఓవర్ టైమ్ పని చేయించడంవల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నవనే విమర్శలను కూడా శ్రీ పుణాచా ఖండించారు.

వియత్నామ్ సమస్యపై థాంట్‌తో ఫుల్ బ్రైట్ పరిభ్రమతుల చర్చలు

ఐక్యరాజ్యసమితి మార్చి 23 పిటిఐ

అమెరికా సెనేట్ సభ విదేశ వ్యవహారాల ఉపసంఘసభ్యులు నిన్న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకొని ఇతరవిషయాలతో పాటు వియత్నామ్ సమస్యపై చర్చలు జరిపారు.

ఉథాంట్‌తో దాదాపు రెండుగంటల సేపు సమాలోచనల అనంతరం సెనేట్ ఉపసంఘం చైర్మన్ విలియం ఫుల్ బ్రైట్ విలేకరులతో మాట్లాడుతూ, రాజీ కుదుర్చుకోవడానికి అమెరికా ప్రభుత్వం ఇతోధికశ్రద్ధ ప్రదర్శిస్తే తప్ప వియత్నామ్‌లో శాంతి నెలకొనే అవకాశాలు గోచరించడం లేదని అన్నారు

వియత్నామ్ సమస్యపై రాజీ చర్చలకు మార్గం ఏర్పడడానికి ఉత్తర వియత్నామ్‌పై బాంబుదాడులను అమెరికా విరమించడం అవసరమన్న తన అభిప్రాయాన్ని ఫుల్ బ్రైట్ పునరుద్ఘాటించారు

సెనేట్ విదేశవ్యవహారాల ఉపసంఘ సభ్యులు సమితిప్రధాన కార్యదర్శిని కలుసుకోవడం సమితి చరిత్రలో ఇదే మొదటి పర్యాయం ఉపసంఘ కోరికను అనుసరించి ఈసమావేశం ఏర్పాటైనది

ప్రముఖ హిందీరచయిత పాండే బచన్‌శర్మ ఆకస్మికమరణం

న్యూఢిల్లీ మార్చి 23 (పి. టి. ఐ)

ప్రముఖ హిందీరచయిత శ్రీ పాండే బచన్‌శర్మ ఉగ్ర నేడు హృద్రోగంతో మరణించారు.

ఆయన వయస్సు 67 సంవత్సరాలు ప్రసిద్ధ హిందీ పత్రికకు సంపాదకుడుగా ఆయన [illegible]

కుటుంబనియంత్రణ పథకం అమలులో వైద్యుల తోడ్పాటు

కేంద్రమంత్రి చంద్రశేఖర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ మార్చి 23 (పిటిఐ)

కుటుంబనియంత్రణపథకం అమలులో వైద్యులు సహకరించాలని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేసారు.

ఆ పథకం విషయవస్తుగా అమలు కావాలంటే ప్రైవేటు వైద్యుల సహకారం పూర్తిగా అవసరమని ఆయన అన్నారు

ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా మద్యనిషేధం అమలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు మార్చి 22 ఎ ఎస్ ఎస్

వచ్చే ఆగస్టు 15వ తేదీనుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను మద్యనిషేధం అమలు జరుగవలసిందని ఈ నెల 18, 19 తేదీలలో కరీంనగర్‌లో జరగనున్న మద్యనిషేధ కార్యకర్తల మహాసభ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయనుంది ఈ సందర్భంలో ఒక పథకాన్ని రూపొందించవలసిందని విజ్ఞప్తి సూచించింది అఖిల భారత మద్య నిషేధ పరిషత్తు ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా మద్యనిషేధం అమలుపరచవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది

రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ మండలి కార్యదర్శి శ్రీ సందా నారాయణప్ప మహాసభను ప్రారంభిస్తూ శ్రీ మధురు శంకరాచార్య మహాత్మాగాంధీ లాంటి మహాపురుషులు జన్మించిన భారత దేశంలో మద్యనిషేధం అమలు పరచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు సభకు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించారు తెలంగాణా మద్యనిషేధ కార్యకర్తల సమావేశంలో శ్రీయుతులు ఉమ్మెత్తల కేశవరావు కె. నారాయణరావు ముదిగంటి జగన్నాథశాస్త్రి జి వి సుబ్బారావు రాజిరెడ్డి శ్రీరామమూర్తి బి. వెంకటరామారావు ప్రభృతులు ప్రసంగించారు.

నూలువస్త్రాల దిగుమతిపై ఆంక్షలు కొనసాగింపు

గాట్ రాజ్యాల నిర్ణయం

జెనీవా మార్చి 23 (రాయిటర్)

ప్రపంచ మార్కెట్‌లో నూలు వస్త్రాలు వాణిజ్యానికి సంబంధించిన నిబంధనలను మరో మూడు సంవత్సరాల పాటు పొడిగించాలని 29 దేశాల ప్రతినిధులు సూత్రప్రాయంగా అంగీకరించారు

ఎక్కువ వ్యయంపై ఉత్పత్తి చేసే దేశాల నుండి నూలువస్త్రాలు దిగుమతి అయి తమ ఉత్పత్తులకు దెబ్బ తగిలే పక్షంలో ఆ నిబంధనల ప్రకారం ఏ దేశమైనా ఆ దిగుమతులపై నిర్బంధాలు విధించవచ్చు.

ఖిమ్మారుపాఠశాలవిద్యార్థుల స్వయంపాలనా దినోత్సవం

ఖిమ్మారు మార్చి 23

ఖిమ్మారు ఉన్నతపాఠశాలలో ఈ నెల 7వ తేదీన విద్యార్థుల స్వయంపాలనాదినోత్సవం జరిగింది. 10 11వ తరగతుల విద్యార్థులు 30మంది ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పనులలో పనిచేశారు 11వ తరగతి విద్యార్థి శ్రీ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయుడుగా వ్యవహరించారు.

పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్ వాసుభూషణం, ఇతర ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరైనారు. కార్యక్రమ నిర్వహణలో విద్యార్థులు సమర్థవంతంగా వ్యవహరించారని అతిథులు ప్రశంసించారు

సదాశివపేట

సదాశివపేట ఉన్నతపాఠశాలలో ఈ నెల 16వ తేదీ స్వయం పాలనా దినోత్సవం జరిగింది 10వ తరగతి విద్యార్థి బి ప్రకాశ్ ప్రధానోపాధ్యాయుడుగా వ్యవహరించారు విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణాభావాన్ని ఉపాధ్యాయులు, ఇతర అతిథులు ప్రశంసించారు

కెన్నడీని హత్యచేయడానికై కుట్రపన్నినట్లు క్లేషాపై గ్రాండ్ జ్యూరీ నేరారోపణ

న్యూ ఆర్లియన్స్ మార్చి 22 (రాయిటర్)

అధ్యక్షుడు కెన్నడీని హత్యచేయటానికి కుట్రపన్నినట్లు న్యూఆర్లియన్స్ వర్తకుడు క్లేషాపై గ్రాండ్ జ్యూరీ నిన్న నేరారోపణ చేసింది.

కెన్నడిహత్యకు కుట్ర జరిగిందని ప్రాథమిక సాక్ష్యాధారాలద్వారా డిస్ట్రిక్ అటార్నీ జిమ్‌గారిసన్ రుజువు పరచినట్లు ముగురు న్యాయమూర్తులతో కూడిన ప్రత్యేక న్యాయస్థానం గత వారం నిర్ణయించింది దానిపై కేసు గ్రాండ్ జ్యూరీ విచారణకు వచ్చింది

గ్రాండ్ జ్యూరీకే క్లేషాపై చేసిన నేరారోపణలో దిగువవిధంగా ఉన్నది -

"1963 సెప్టెంబర్ 1 అక్టోబర్ 10వ తేదీ మధ్యకాలంలో న్యూ ఆర్లియన్స్ నివాసియైన కేసా ఉద్దేశపూర్వకంగా న్యాయవిరుద్ధమైన రీతిలో డెవిడ్ పెర్రీ లీహార్వే ఆస్వాల్డ్‌లతోను ఇక్కడి పేర్కొనని తదితర వ్యక్తులతోను కలసి జాన్ ఎఫ్ కెన్నడీని హత్యచేయడానికి కుట్రపన్నాడు"

అమెరికన్ వైమానిక స్థావరాల ఏర్పాటుకు థాయిలాండ్ సమ్మతి

వాషింగ్టన్ మార్చి 23 (రాయిటర్)

అమెరికన్ బాంబర్ విమానాల స్థావరాలు నెలకొల్పడానికి థాయిలాండ్ సమ్మతించినందుకు అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ హర్షం ప్రకటిస్తూ వియత్నామ్‌పై అమెరికన్ విమాన దాడులను మరింత సమర్థవంతంగా కొనసాగించడానికి ఈ చర్య విశేషంగా తోడ్పడగలదని చెప్పారు

వైమానిక స్థావరాల ఏర్పాటు ఒప్పందంపై డీన్‌రస్క్ ప్రత్యేకంగా ఒక ప్రకటన జారీచేసారు "ఆగ్నేయాసియా రక్షణ అనే ఉమ్మడిప్రయోజనంకోసం థాయిలాండ్ తోడ్పడుతున్నందుకు ప్రెసిడెంట్ జాన్సన్ తన హర్షాతిరేకాలను వెల్లడించవలసినదిగా తనను కోరారని" రస్క్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

బాంకాక్ నగరానికి ఆగ్నేయదిశలో 105 మైళ్ళ దూరంలో ఉన్న ఉటపావా స్థావరాన్ని అమెరికన్ బి 52 బాంబర్ విమానాన్ని ఎప్పటినుండి ఉపయోగించుకోనున్నది ఈ ప్రకటనలో చెప్పలేదు ఒప్పందం గురించి థాయిలాండ్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటనలో కూడా ఈ విషయాన్ని పేర్కొనలేదు

జలసింధి డామ్ పథకానికి గుజరాత్ వ్యతిరేకత

ముఖ్యమంత్రి హితేంద్రదేశాయ్ ప్రకటన

అహమదాబాద్, మార్చి 23

జలసింధి డామ్ విషయంలో మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు కుదుర్చుకొన్న ఒప్పందాన్ని గుజరాత్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ రాష్ట్ర శాసనసభలో నేడు ప్రకటించారు.

"ఈ విషయంలో మా వైఖరి సుస్పష్టం" అని ఆయన అన్నారు

శ్రీ మనూభాయ్ పాల్కివాలా ప్రశ్నకు సమాధానం చెబుతూ వచ్చే నెలలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో కలుసుకొని నర్మదాలోయ ప్రాజెక్టు గురించి చర్చలు కొనసాగించగలనని ఆయన అన్నారు. ఖోస్లా కమిటీ సిఫారుసుల ప్రాతిపదికపై చర్చలు సాగుతాయని ఆయన వివరించారు. మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి కూడా ఈ చర్చలలో పాల్గొనగలరని ఆయన తెలిపారు.

విజయ భారత సాంస్కృతిక సంఘం

హైదరాబాదు మార్చి 23

హైదరాబాద్ నగరంలో గన్ ఫౌండ్రీ ప్రాంతంలోని విజయభారత సాంస్కృతిక సంఘానికి ఈ నెల 19వ తేదీన జరిగిన ఎన్నికలలో ఈ క్రింద పేర్కొన్న వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ ఇ. జాన్జి ఉపాధ్యక్షుడు శ్రీ వి రామచందర్ కార్యదర్శి: శ్రీ బి దేవసహాయం. సహాయ కార్యదర్శి. శ్రీ కె సత్యనారాయణ కోశాధికారి. శ్రీ ఆర్. నరేందర్.

సిద్దిపేట ప్రాంతంలో వడగళ్ళ వాన

సిద్దిపేట, మార్చి 22

గత శుక్రవారంనాడు కురిసిన వడగళ్ళవాన ఫలితంగా సిద్దిపేట పంచాయతీ సమితి ప్రాంతంలో గల చిన్న కోడూరుగ్రామంలో పంటలకు తీవ్ర నష్టం కలిగిందని శ్రీ ధర్మయ్య తెలియజేసారు.

అమూల్ నుంచి క్రొత్త పదార్థము!

అమూల్ స్ప్రే

ప్రోటీన్లు అధికంగాగల బేబీ ఫుడ్

ఏ ఇతర పాల ఆహారంలోను శరీర నిర్మాణ ప్రోటీన్లు ఇంతకు మించి లేవు!





20 సెకండ్ల లోపుగా కరుగుతుంది...సులభంగా జీర్ణమవుతుంది!

బిడ్డ తన మొదటి రెండేళ్లలోను బరువును నాలుగు రెట్లు అధికం చేసుకుంటూ త్వరగా పెరగాలి. ఇందుకు ఆధారమైన ప్రోటీన్ అమూల్ స్ప్రే నుండి లభిస్తుంది.

సులభంగా జీర్ణమవుతుంది

అమూల్ స్ప్రే, యూరప్, యు.ఎస్.ఏ.లలో చేసే ఉన్నతమైన 'స్ప్రే-డ్రైయింగ్' పద్ధతి ప్రకారం "చెయ్యబడుటచే బాగా జీర్ణమగుటయే గాక పాలలోని ప్రోటీన్ యొక్క విశిష్టత, ఉత్తమత్వము ఉన్నతస్థితిలో వుంచబడతాయి.

దీనిలో విటమిన్‌లు, ఇతర మంచి పదార్థములు కూడ వున్నాయి

అమూల్ స్ప్రేలో విటమిన్‌లు వున్నాయి. కార్బొహైడ్రేట్స్, క్రొవ్వు పదార్థములు, లోహ పదార్థములు తదితర పోషకత్వపు పదార్థములు కూడ సరితూక మిశ్రమముగా వున్నాయి. నియాసిన్, సోడియమ్ అయొడైడ్, ఫోలిక్ ఏసిడ్ సహజ స్థితిలో వున్నాయి.

అద్భుతంగా కరుగుతుంది

పేస్టు చెయ్యనవసరం లేదు. కావలసిన వేడి నీటిలో అమూల్ స్ప్రేను బాగా కలపండి. 20 సెకండ్ల లోపుగా మీ బిడ్డకు పాలు తయారవతాయి! పాలపీక అడ్డుకు పోదు.

మీ బిడ్డకి తగినది అమూల్ స్ప్రే

ASPIAS-1 TEL

అమూల్ స్ప్రే మీకు 500 గ్రాముల డబ్బాలు (1 పౌనుకు పైగా 46 గ్రాములు)లో లభిస్తుంది

ఏకైక డిస్ట్రిబ్యూటర్‌లు: వాల్టాస్ లిమిటెడ్ □ కయిరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్‌చే తయారు చేయ్యబడినది.

మద్రాస్, ఆంధ్ర స్టేట్‌లలో పంపిణీ చెయ్యబడుతోంది.

అవసరమైతే భారీ యెత్తున ఉద్యమం

విజయవాడ మార్చి 23 పి టి ఐ)

నిబ్బంది కోరికలను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రం చేయవలసి వస్తుందని విజయవాడలోని సహకార కేంద్ర బ్యాంకు అధికారులను రాష్ట్రబ్యాంకులనిబ్బంది మాఖ్యకేంద్ర కమిటీ హెచ్చరించింది

కేంద్రకమిటీ సమావేశానికి డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ అధ్యక్షత వహించారు

సహకార బ్యాంకులకుకూడా పారిశ్రామిక వివాద చట్టం వర్తిస్తుంది ఉద్యోగం నుండి తొలగించిన కార్మికనాయకుని తిరిగి పనిలో చేర్చుకోవాలి నిబ్బందికి జీతాలు సహా ఇతర ఇతర మంజూరు చేయాలి నిబ్బందికోరికలపై ముఖాముఖి చర్చలు అంగీకరించాలని అధికారులకు ఆయన విజ్ఞప్తిచేసారు

12వ సంయుక్త వారం

శ్రవణపేయమైన పాటలు
కన్నులపండువైన నృత్యాలుగల
వినోదాత్మక చిత్రం

దేవేంద్రగోయల్స్
"దస్‌లాఖ్"
(ఈస్ట్‌మన్ కలర్)

* సంతై బలిత హెలెన్ ఫ్రాంకీ
ఓంప్రకాష్

సంగీతం: రవి
దర్శకత్వం: దేవేంద్రగోయల్

అశోక్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజూ ఆటలు: 3-00, 6-15, 9-30
మరియు
మోహన్-బారంగాబాద్
దుర్గాకామందిర్-వరంగల్

వి. మరిదేశ్వరరావు అండ్ కంపెనీ రిలీజ్

బైరాగినియాలో 44 వేల టన్నుల ధాన్యం స్వాధీనం

ముజఫర్ పూర్, మార్చి 23 (పి టి ఐ)

ముజఫర్ పూర్ జిల్లాలోని బైరాగినియా గ్రామంలోని ఒక బియ్యం మిల్లు నుండి నిన్న 44 వేల టన్నుల వరిధాన్యం, బియ్యం 400 మణుగుల అవమానె ఎనిమిదివందల మణుగుల మానెగి జలను స్వాధీనపరచుకున్నట్లు నేడిక్కడ అధికారికంగా తెలిసినది ఈ సరుకు విలువ సుమారు 25 లక్షల రూపాయలు ఉంటుంది

ఈ సందర్భంగా అరెస్టు చేసిన ముగ్గురు వ్యక్తులను నిశామరి సబ్ డివిజనల్ అధికారిముందు హాజరు పరచారు. ఆయన వారికి జామీను నిరాకరించారు

ఈవిధంగా పెద్దమొత్తంలో అత్యవసరవస్తువులను పట్టుకోవడం ఇది రెండవ సారి. గతవారం రెండున్నర లక్షల టన్నుల ఆహార ధాన్యాలను స్వాధీనపరచుకున్నారు.

అజంతా ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్ మార్చి 23

కాచీగూడ-మన్మాడ్ ల మధ్య నడిచే గోదావరి వ్యాలీ ఎక్స్‌ప్రెస్ పేరును వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి "అజంతా ఎక్స్‌ప్రెస్" అని మారుస్తున్నారు ఇది దేశంలోని మీటర్ గేజి రైళ్ళన్నిటిలోకి అక్కువ వేగంగా వెళ్లే రైలు అని దక్షిణ మధ్య రైల్వే అధికారులు అన్నారు

ఇది గంటకు సగటున 42 కిలోమీటర్ వేగంతో పోతుంది

కాచీగూడ-మన్మాడ్ ల మధ్య దీని ప్రయాణ సమయాన్ని వచ్చే ఏప్రిల్ నుండి 55 నిమిషాలు తక్కువ చేశారు

కౌన్సిల్ మాజీసభ్యుని మరణం

కర్నూలు మార్చి 23

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు శ్రీ బి చిన్నశివారెడ్డి నేడు మధ్యాహ్నం ఒంటిగంటకు మరణించారు.

బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో తిరిగి క్లే ఘన విజయం

న్యూయార్క్, మార్చి 23 ఎ. ఎఫ్ పి

ప్రపంచ హెవీవెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ అజేయుడు అయిన కేషియస్ క్లే నిన్న రాత్రి ఇక్కడ జరిగిన పోటీలో తన బిరుదు సవాలుచేసిన జోరాఫాలీని 7వ రౌండ్‌లో నేలకూల్చి తన ఖ్యాతిని నిలబెట్టుకొన్నారు

ప్రపంచ ఛాంపియన్ బిరుదానికై గత 10సంవత్సరాలుగా జోరాఫాలీ కన్నకలలు సవ్యసాచిగా విజృంభించిన కేషియస్ ముష్టి ఘాతాల పరంపరలో శాశ్వతంగా అణగిపోయాయి

ఎనిమిదిమంది పిల్లల తండ్రి 34సంవత్సరాల వయస్సులోఉన్నా ఫాలీ కేషియస్‌ను ఇదివరలో సవాలుచేసి పోటీకివచ్చిన 8మంది వలెనే పరాభవం పొంది. మానసికంగా శారీరకంగా తీవ్రంగాగాయపడి 7వరౌండ్ ప్రారంభమైన. ఒక నిముషం 48సెకండ్లలో మొదలు నరికినచెట్టువలె నేల కూలిపోయాడు "ఫుల్ కౌంట్ ముగిసినా ఫాలీ ఉడపబార్థంఖలేస్పృహలేనిస్థితిలో పడిఉన్నాడు.

అంతకుపూర్వం4వరౌండులో నేఫాలీ గట్టిగా దెబ్బతిన్నా ఫుల్ కౌంటీలోగా తెప్పరిలుకొనితిరిగి పోరుకునిద్ధమైనాడు అప్పటి నుండి కేషియస్ ముష్టియుద్ధ కౌశలం మరీ విజృంభించింది. బయట ఎవ్వరెనా ఎన్ని మాటలైనా చెప్పవచ్చు కాని వేదికపై నిలచి ముష్టియుద్ధానికి తలపడినతర్వాత క్లేషియస్ సాటిలేని మేటి అని మరోపారి రుజువైనది ప్రత్యర్థికి ఊపిరి పలుపుకొనే వ్యవధి అయినా యివ్వకుండా క్లేషియస్ ముష్టి ఘాతాలను కురిపించడంతో జోరాఫాలీ నిశ్శేష్టుడై ఛాంపియన్ కావాలన్న తన లక్ష్యం నెరవేరక తన పేరు వలెనే ఫాల్" (తప్పిదం)అని గ్రహించి ఉంటాడు.

ఇంతటి పోటీలో పాల్గొన్నా చెక్కచెదరకుండా నిలచి క్లేషియస్ విజయం పాగించి మూడు లక్షల డాలర్లు సువాయానంగా ఆర్జించుకొన్నాడు ఛాంపియన్‌షిప్ బిరుదుకై తనను సవాల్ చేసి పోటీకి వచ్చిన వారిని గత 12 నెలల్లో క్లేషియస్ ఓడించడానికి ఇది 7వ పర్యాయం వోడిపోయి ఫాలీ బ్యాంకింగ్ రంగంలో ఇక అనామకుడై పోతాడు. వోడిపోయినా ఫాలీ నైతం 75 వేల డాలర్లు ఆర్జించుకొన్నాడు బాక్సింగ్ ద్వారా అతని ఆర్జనలో ఇదే పెద్ద మొత్తం చిట్టచివరి మొత్తం కావచ్చు

ఇంతగా ఖ్యాతి వచ్చినా ఇప్పుడు క్లే వయస్సు 25సంవత్సరాలు మాత్రమే అయినా ప్రత్యర్థికి అవకాశంకుండా తప్పుకొంటూ అతడిలో బలహీనతలను కనిపెట్టి అవకాశం లభించే వరకు వేచి అతడిని రెచ్చగొట్టి చివరకు విజృంభించటంలో ఆరితేరాడు.



రాష్ట్రపతి అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి వి. సుబ్బారెడ్డి గవర్నర్ ప్రసంగాన్ని చదువుతున్న దృశ్యం

ఈశాన్యబొంబాయిలో మీనన్ మరి నలుగురి నామినేషన్లు దాఖలు

బొంబాయి మార్చి 23 (యు ఎన్ ఐ)

ఈశాన్య బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గ ఉపఎన్నికలో శ్రీ వి. కె కృష్ణమీనన్‌తో సహా ఐదుగురు ఇండిపెండెంటు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు

జనరల్ ఎన్నికలలో శ్రీ కృష్ణ మీనన్‌ను వోడించి ఈ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. బి. బాల్దే హఠాన్మరణంవల్ల ఈ ఉపఎన్నిక అవసరమైనది

నామినేషను దాఖలు చేయడానికి తుది గడువు మార్చి 27 పరిశీలన 28 ఉపసంహరణకు 30వ తేదీ పోలింగ్ ఏప్రిల్ 23న జరుగుతుంది

డాక్టర్ టి. ఆర్ నర్వాసే కాంగ్రెస్‌ను అభ్యర్థిగా పోటీ చేయాలని బి. పి. సి సి నిర్ణయించింది. కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ధ్రువీకరించవలసిఉన్నది ఆయన ఇంకా నామినేషన్ దాఖలు చేయలేదు

శ్రీ మీనన్ మినహా మిగిలిన అభ్యర్థులు స్వయంగా వచ్చి అడిషనల్ కలెక్టర్ సమక్షంలో దాఖలు చేశారు.

శ్రీ మీనన్ నామినేషన్ పత్రాన్ని ఉత్తరబొంబాయి వోటర్స్ కౌన్సిల్ తరపున శ్రీ ఆర్. కె. రంగనల్లా దాఖలు చేశారు. శ్రీ మీనన్ మార్చి 25 న రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో ప్రమాణ స్వీకారంచేస్తారు.

కుమారిసరస్వతిభూటాని శ్రీ నరేశ్ ప్రేమ్‌దాస్ గజ్మాని శ్రీ కె టి మీర్ చందాని శ్రీ ఆర్ ఎస్ కూర్మి కూడా నామినేషన్లు దాఖలుచేశారు ఈ ఐదుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు మొన్నటి జనరల్ ఎన్నికలలో ఏదో ఒక నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయారు

హఠయోగి శ్రీ ఎల్ రావు కూడా ఈ స్థానానికి పోటీచేయడం సంభవం.

ఉత్తరబొంబాయి వోటర్స్ కౌన్సిల్ శ్రీ మీనన్ తమఅభ్యర్థిగా పోటీకి నిలబెట్టాలని నిర్ణయించినట్లు నేడు ప్రకటించింది మొన్నటిఎన్నికలో శ్రీ మీనన్ ఓటమికి ఎన్నికల ప్రచారయంత్రాంగం బలహీనత మొదలైనకారణాలు ఉన్నాయనీ రాజకీయంగా ప్రజలు తిరస్కరించడం కారణంకాదనీ భావిస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొన్నది.

పొదుపుచేయడానికై సిబ్బంది తొలగింపు అన చితమని పమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 23

పొదుపుచర్యగా సిబ్బందిని తగ్గించడం తగదని నేడు శాసన మండలిలో కాంగ్రెస్ సభ్యుడొకరు ప్రతిపక్ష సభ్యుడొకరు కోరారు

ప్రభుత్వసిబ్బందితో తక్కువ స్థాయి వారిని అసలే తగ్గించరాదని సభ్యులు సూచించారు

పొదుపుకోసం సిబ్బందిని ఉద్యోగాలు తీసివేయరాదని గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ కె రామచంద్రారెడ్డి అన్నారు

పేద ఉద్యోగులను తొలగించరాదని శ్రీ ఎస్ టి పి. వి కూర్మాచార్యులు తీర్మానంపై చర్చ సందర్భంలో సూచించారు ఆర్థికశాఖవంటి కొన్ని శాఖలలో అనేకమంది డిప్యూటీ సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారని వారి సంఖ్యను తగ్గించవచ్చునని ఆయన అన్నారు.

విద్యాశాఖ డైరెక్టరని. ఉన్నత విద్యాశాఖ డైరెక్టరని ఇద్దరు ఉండటంకంటె ఒక డైరెక్టరు ఉంటే చాలునని. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరే గిరిజన సంక్షేమం, మహిళా సంక్షేమం వంటి కార్యక్రమాలకు కూడా బాధ్యత వహించవచ్చునని ఆయన సూచించారు. కొన్ని కొన్ని ఉద్యోగాలను పూర్తిగా రద్దు చేసే విషయం పరిశీలించడానికి కమిటీని నియమించాలని కూడా శ్రీ కూర్మాచార్యులు సూచించారు.

పంచాయతి సమితులను రద్దు చేస్తే 30 నుండి 40 కోట్లవరకు ఆదా కాగలదని కూడా ఆయన అన్నారు.

ధన్యవాదాల తీర్మానాన్ని ప్రతిపాదించడానికి ముందు కొందరు ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం చెప్పారు. గవర్నర్ స్వయంగా ప్రసంగించలేదు కనుక ధన్యవాదాల తీర్మానం అనవసరమని వారు వాదించారు.

గవర్నరు తన ప్రసంగాన్ని చదవడానికి స్పీకరుకు అధికారాలను ఇచ్చారు గనుక ఆయన ప్రసంగించినట్లేనని చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య రూలింగ్ ఇచ్చారు

గవర్నర్ ప్రసంగం చేసినానడం యదార్థం కాకపోవచ్చునని, గవర్నర్ తన ప్రసంగాన్ని చదివించారనడం సబబని శ్రీ వి. పి. రాఘవాచారి అన్నారు.

కావాలనుకుంటే సభ్యులు తీర్మానానికి సవరణలు ప్రతిపాదించవచ్చునని చైర్మన్ సూచించారు

ప్రసంగాన్ని కొనసాగించవలసిందిగా శ్రీ రామచంద్రారెడ్డిని చైర్మన్ ఆదేశించారు.

శ్రీ రామచంద్రారెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆహార ధాన్యాలను మనం సరఫరాచేయాలంటే తగినంతగా ఎరువులను ఇవ్వాలని కేంద్రాన్ని అడగాలని సూచించారు బ్లాక్ మార్కెట్ దార్లను పిడుగులలో ఊరేగించాలని ధరలు తగ్గాలంటే అదొక మార్గమని శ్రీ రెడ్డి అన్నారు.

ధన్యవాదాల తీర్మానాన్ని బలపరుస్తూ డాక్టర్ తోలేటి కనకరాజు మాట్లాడారు. సమ్మెచేస్తున్న వాసి సర్జన్లకు పోస్టుగ్రాడ్యుయేట్లకు రెండు వందలు మూడువందలవరకున్న స్టైపండ్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వాసి సర్జన్లపట్ల ప్రభుత్వం సానుభూతి పూర్వకంగా వ్యవహరించాలని ఆయనసూచించారు.

వాసి సర్జన్లను పోస్టుగ్రాడ్యుయేట్ల కోర్కెలనుబలపరుస్తూ డాక్టర్ లాఖరస్ కూడా మాటాడారు.

రేపు ఉదయం 10 గంటలకు శాసన మండలిలో చర్చ పునః ప్రారంభమవుతుంది

పత్రికా వ్యవహారాల కొత్త ప్రధానాధికారి

న్యూఢిల్లి మార్చి 23

పత్రికా వ్యవహారాల ప్రధానాధికారిగాను రేడియో సమాచార మంత్రిత్వశాఖలో కాశ్మీర్ ప్రచార విషయాలను చూచే ప్రత్యేక అధికారిగాను శ్రీ జి. గోవిందన్ పదవీ స్వీకారం చేశారు.

ప్రత్యేక ఉదయం ఆట
11-15 గం లకు
తోబుట్టువులు
శ్రీ సావిత్రి కాంతారావు జగ్గయ్య చలం, యన్ వి. రంగారావు
కమల్ టాకీసు
హైదరాబాద్

నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల చట్టం క్రింద 1956 భారత కంపెనీల చట్టం 25 సెక్షన్ ప్రకారము యీ దిగువ పేర్కొన్న వ్యక్తులు ప్రెసిడెంట్లుగా, తమ పేరుల కెదురుగా పేర్కొన్న అసోసియేషన్లను పరిమిత లయబిల్టీతో పేరుకు చివర "లిమిటెడ్" "ప్రయివేట్ లిమిటెడ్" పదములు లేకుండా రిజిస్టరు చేసే దుకు లైసెన్సు లకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల రిజిస్ట్రారు, హైదరాబాదు వారి రాష్ట్ర దరఖాస్తులు పెట్టుకొన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పుట సాంఘిక సేవచేయుట సమానావకాశాల కల్పన ద్వారా సర్వోదయ సమాజ స్థాపనకు పాటుబడుట సదరు సంస్థల ప్రధానాశయము వాటి మెమొరండం మరియు ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్లు ఆయా సంస్థల ఈ దిగువ చిరునామాలలో చూచుకొనవచ్చును.

1. మంగిదొడ్డి కదిరప్ప అగ్రికల్చరల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నడిమి చెర్ల పోస్టు అగ్రహారం వాయల్పాడు తాలూకా చిత్తూరు జిల్లా.

2. ఒంగోలు కొండయ్య మాసాపేట ఇండస్ట్రియల్ అసోసియేషన్ మునిసిపల్ రోడు మాసాపేట, కడప పోస్టు కడప జిల్లా.

పై దరఖాస్తుల విషయంలో ఆక్షేపణలున్న వ్యక్తులు కంపెనీలు, అసోసియేషన్లు తమ ఆక్షేపణలను, నేటినుండి 30 రోజులలో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పరిశ్రమలశాఖ అదనపు కార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ వ్యాపారేతర కంపెనీల రిజిస్ట్రారు హైదరాబాదు-4 లకు విడివిడి లేఖల ద్వారా తెలుపుకొనవలెను.

(R-4203)

నేడే చూడండి!

రీగల్-ఖైరతాబాద్
రోజు 3 ఆటలు: 2-45 6-30 9-30
సత్యటాకీస్-అల్వాల్
రాధాకృష్ణ మహబూబ్ నగర్
కృష్ణటాకీస్-నల్లగొండ
శశిమహల్-రాయచూర్

భారతదేశం ప్రసిద్ధిగాంచిన

హస్తకళా
షాజీ
గారితో
సలహా
తీసుకోండి

నపుంసకత్వమును దూరము చేయుటకు నవీన వయస్సును బలమును మరియు కొత్త యౌవనమును ప్రాపించుకొనుటకు దక్షిణపు ఉపకరణము గ్యారంటీ మరియు గుహ్యస్థానంతో తీయించుకొనుచు కలిసే పౌలుఉపయోగించు డిగంసాలీ గం. నుండి 9 వరకు వెలవులేదు
దవాఖానాజీ ఎన్ సుధాకర్ ఆప్ ఫార్మసీ
బ్యాచులర్ క్వార్టర్స్ ఎదుట
మొజంజాహీ మార్కెట్ హైదరాబాద్
ఫోన్ 44975.

హెచ్. ఎస్. సి.
విద్యార్థులకుసదవకాశము
"హైస్కూల్ ఇంగ్లీష్ గ్రామర్ ఇన్ ఏ నట్ షెల్" అను పుస్తకము చదివి వారం రోజుల్లోనే స్వప్రయత్నంతో సెకండ్ పేపర్‌లో యివ్వబడే సంపూర్ణవ్యాకరణ సమస్యలను సాధించుకొనండి
ధర: 120 పైసలు;
లభించు స్థానములు:-
1) జి. ఆర్ కె. రెడ్డి మోసా నిజామాబాద్ జిల్లా
2) ఆదర్శపు పుస్తకాలయము స్టేషన్ రోడ్ నిజామాబాద్

(R-5217)

2వ వారం!
ఫిల్మ్స్ హయాత్ సమర్పించు
నాగిన్
పయోజనులకు మాత్రమే

దర్శకత్వం: ఖలీల్ కేసర్ & రతన్‌కుమార్
(బూట్ పాలిష్ ఫేమ్)
సవరంగ్ (ఎయిర్ కండిషన్డ్) హైదరాబాద్ డీలక్స్ థియేటర్
రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30
ఫుల్లి ఎయిర్ కండిషన్డ్

AVM

బసంత్
హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30 6-00 9-30
శ్రీనివాస్
వరంగల్
రోజ్ టాకీస్ కరీంనగర్

31-3-67 శుక్రవారం గొప్ప విడుదల

మానవ మనస్తత్వపు విలువలు నిరూపించే కొత్తరకం చిత్రంలో ధర్మేంద్ర షర్మిల నిగూఢ నటనను చూచి ఆనందించండి.

ఎల్. బి. ఫిల్మ్స్
"అనుపమ"

*శశికళ దేవన్ వర్మ, దుర్గాఖోటి, డేవిడ్ తరుణ్ బోస్
రచన దర్శకత్వం: హృషికేష్ ముఖర్జీ
సంగీతం: హేమంత్ కుమార్
జమ్‌రుద్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆగస్ట్ పిక్చర్స్ రిలీజ్

ప్రతి ఆట క్రిక్కిరిసి పోవుచున్నది!

షేరడాకు
దర్శకత్వం రాధాకాంత్
సంగీతం గణేష్
* షేక్ ముక్తార్ పి రణ్ ధావా సుందర్ శ్రీకాయ
కృష్ణా గుల్జార్ హౌజ్ హైదరాబాద్
తాజ్ మహల్ మల్లేపల్లి హైదరాబాద్
విజయలక్ష్మి అమీర్ పేట
నూర్ మహల్ అంబర్ పేట
శ్రీశాయ్ బోలారం
నేటినుండి ఆదివారం వరకు రోజు 3ఆటలు: 2.30, 6.30, 9.00

4వ వారం!
(ప్రసాద్ పిక్చర్స్ సమర్పణ)
మిలన్ (ఈస్ట్‌మన్ కలర్)
సంగీత శ్రీకాంత్ ప్యారెలాల్
* సునీల్ దత్ నూతన్ సుమన్ ప్రాణ్ ముక్రి అరుణ, రాయ్
ప్యాలెస్ హైదరాబాద్
మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 3 రోజూ
2-45 6-00 9-30 2-30 6-00 9-30
మరియు
సాదియా బారంగాబాద్
తీరందాజ్-గుల్బర్గా



మేనెలలో గజేంద్రగడ్కర్ కమిషన్ నివేదిక సమర్పణ

న్యూఢిల్లి మార్చి 23 (పి.టి.ఐ.)

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం సమస్యను పరిశీలించడానికి నియమించబడిన గజేంద్రగడ్కర్ కమిషన్ తమ నివేదికను మే నెలాఖరు నాటికి ప్రభుత్వానికి సమర్పిస్తుందని లోక్ సభలో ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ సర్దార్ ఎస్ ఎమ్ బెర్లీన్ చెప్పారు

ఇండోనీషియా మంత్రివర్గంలో మార్పులు జరగవట

జకార్తా మార్చి 23 (పిటిఐ)

ఇండోనీషియా శాశ్వతిక అధ్యక్షుడు జనరల్ సుహర్తో మంత్రివర్గంలో మార్పులు చేయనున్నారన్న వదంతులను ఇండోనీషియా విదేశాంగ మంత్రి అదమ్‌మలిక్ నేడుఖండించారు అంతా సవ్యంగా సాగిపోతున్నది మార్పులు చేయవలసిన అవసరంలేదు"అని అన్నారు

మహారాష్ట్రకు 12 కోట్ల మిగులు బడ్జెట్

బొంబాయి మార్చి 23 (పిటిఐ)

మహారాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎస్. కె. వాన్ ఖెడే నేడు అసెంబ్లీలో సమర్పించిన 1967-68 శాశ్వతిక బడ్జెటులో 12 కోట్ల 72 లక్షల మిగులు చూపారు కొత్త పన్ను లేవీ ప్రతిపాదించలేదు

మహబూబ్ నగర్ టెలిఫోన్ ఎక్స్‌చేంజి

హైదరాబాద్ మార్చి 23

మహబూబ్‌నగర్‌లో 25 లైనులతో ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్‌చేంజిని నేడు ప్రారంభించారు.

పాంతీయ సంఘం అధ్యక్షుని ఎన్నిక

హైదరాబాద్ మార్చి 23

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘ అధ్యక్షుడున్ని ఎన్నిక నిమిత్తం ఏప్రిల్ 3వ తేదీన సాయంకాలం శాసన సభా భవనంలోని అసెంబ్లీ హాలులో జరుగుతుంది

ఈ సమావేశానికి అధ్యక్షతవహించే నిమిత్తం శాశ్వతిక అధ్యక్షుగా ఆదిలాబాదు జిల్లా నిర్మల్ నియోజకవర్గం శాసన సభ్యుడు శ్రీ పి నర్సారెడ్డిని గవర్నరు నియమించారు.

శ్రీకాకుళం లోక్ సభ నియోజకవర్గంలో ఉపఎన్నిక కార్యక్రమం

న్యూఢిల్లి మార్చి 23

శ్రీకాకుళం నియోజక వర్గంనుంచి లోక్ సభకు ఎన్నికైన శ్రీ గౌతు లచ్చన్న లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినందున ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించింది. నామినేషను దాఖలు చేయడానికి ఆఖరు తేదీ ఏప్రిల్ 3 నామినేషన్ల పరిశీలన గడువు తేదీ ఏప్రిల్ 4. నామినేషన్ల ఉపసంహరణకు గడువు తేదీ ఏప్రిల్ 6. అవసరమైతే పోలింగు ఏప్రిల్ 27న జరుగుతుంది ఎన్నిక ఏప్రిల్ 29న పూర్తవుతుంది.

లోక్ సభకు భోజన విశ్రాంతి సమయం

న్యూఢిల్లి మార్చి 23 (పి.టి.ఐ)

వచ్చేసోమవారంనుండి మధ్యాహ్నం ఒంటి గంట రెండుగంటల మధ్య భోజన విశ్రాంతి సమయం తీసుకోడానికి లోక్ సభ నేడు అంగీకరించినది. ఈ నిర్ణయం ప్రకారం ఇక లోక్ సభ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు తర్వాత రెండు గంటల నుండి ఆరుగంటలవరకు సమావేశాలు జరుపుతుంది

ప్రతిపక్ష నాయకులతో జాము జరిపిన చర్చలలో వారు ఈ ఏర్పాటుకు అంగీకరించారని స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు సభలో చెప్పారు

అ జేకాక ఏదేని అశాంతి అరగంట చర్చ జరగాలని ఎప్పుడైతే ఉన్నప్పుడల్లా సాయంకాలం 5-30 గంటల నుండి అరగంటపాటు చర్చ జరపడానికి కూడా ప్రతిపక్షనాయకులు అంగీకరించారని ఆయన చెప్పారు.

మధ్యాహ్న భోజన విశ్రాంతిసమయం ఏర్పాటు చేసినందువల్ల కార్డు ఉన్నవారికే సౌకర్యమనీ అదీగాక ఇదివరకు లోక్ సభ ఇటువంటి ఏర్పాటు చేయడానికి నిరాకరించినదని శ్రీ విభూతిమిశ్రా (కాం) అన్నారు.

శ్రీ నాథ్ పాయ్ మాట్లాడుతూ సభ్యులకు ఇప్పటిలాగే పొట్టా భోజనాలు చేయక తప్పనప్పుడు ఈ విశ్రాంతి సమయంవల్ల ప్రయోజనం ఉండదని పొట్లాం భోజనంవల్ల మొర్రార్జివటి దృఢకాయుని ఆరోగ్యం కూడా చెడిపోతుందని అన్నారు. (పార్లమెంటులో కేంటీన్ లేదు).

కేంటీన్ సమస్య వేరని. అయినా దాని గురించి పరిశీలిస్తానని స్పీకర్ అన్నారు.

భారతదేశంపై చెన్ యీ దూషణ

పీకింగ్, మార్చి 23 (రాయిటర్)

పాకిస్తాన్ జాతీయ దినోత్సవంలో చు చెన్ యీ విదేశాంగమంత్రి చెన్ యీ భారతదేశాన్ని దూషించినందుకు నిరసనగా భారతీయ దౌత్యాధికారులు వాకౌట్ చేశారు.

వాణిజ్యభూమి

బొంబాయిస్టాక్ మార్కెట్‌లో పెక్కుకంపెనీల షేర్లధరలతగ్గుదల

బొంబాయి మార్చి 23

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో స్వల్పంగా జరిగిన వ్యాపారంలో షేర్ల ధరలు సంకుచితమైన మార్పులు చూపించాయి. రానున్న బడ్జెట్‌ను రాజకీయ అనిశ్చిత పరిస్థితులను రేపటినుండి వరుసగా మూడురోజులు సెలవులనూ దృష్టిలో పెట్టుకుని ఆపరేటర్లు ఎవరూ కొత్త బేరాలు సాగించడానికి సిద్ధపడలేదు. కోహినూర్ మిల్స్ షేర్లలో బోనస్‌ను రద్దుచేసే విషయంలో వాటి ధర పెద్దమొత్తంలో తగ్గిపోవడం విశేషం ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ వాటాలధర కూడా బాగా తగ్గింది. సెంచరిమిల్స్ వాటాల ధర కూడా ప్రారంభంలో తగ్గుదలచూపినా క్రమేణా పుంజుకుని చివరకు ముగింపువేళకు ఈ తగ్గుదలను బాలాబాగం భర్తీఅయింది.

స్టీల్స్‌లో తాతా అర్డినరీ వాటాల ధర 107-50. 107-00 మధ్య కొనసాగి చివరకు 107-25 వద్ద నిలకడగా ముగియగా ఇండియన్ బర్న్స్ వాటాల ధర 14-80 వద్ద నిలకడగా ఉంది.

కెమికల్స్ వాటాల ధరలు పెరిగి 8-75 వరకు ముగిసింది.

నగదు జాబితాలో కాపెడ్ షుగర్ 1-00 తగ్గి 75-00 వద్ద ముగియగా ఫ్యాక్స్ స్వల్పంగా తగ్గి 3-25 వద్దముగిసాయి

కలకత్తాస్టాక్ మార్కెట్

కలకత్తా మార్చి 23

ఆపరేటరు ఎవరూ అధికస్థాయిలో చకచకపోవడంతో కలకత్తాస్టాక్ మార్కెట్‌లో ధోరణి తగ్గుదలచూపింది రాజకీయ అనిశ్చిత పరిస్థితి రానున్న బడ్జెట్ దృష్టిలో ఉంచుకొని ఆపరేటర్లు ఎవరూ బేరాలను విస్తృతం చేసుకోడానికి సంసిద్ధతనబరచలేదు తగ్గుస్థాయిలో చెదురుమదురుగా కొనుగోలు సాగినా హెచ్చుస్థాయిలో మద్దతులభించకపోవడంతో కొన్ని ప్రముఖకంపెనీలవాటాల ధరలు ప్రారంభ ధరలకంటె తగ్గుస్థాయిలో ముగిసాయి. వ్యాపారం బాగా జరిగినా ధోరణి నిశ్చలంగాఉంది.

బొంబాయి మార్కెట్

గురువారం, 23-3-1967

పెండిరెడి	361-00
లవంగాలు	345-00
మిరియాలు	197-00
పొదరపము	7200
పుదీన	115-00
కర్పూరం	27-00
నూనెగింజలు రెడి	
వేరుసెనగ పెద్దవి	104-50
విజాగ్	108-50
కోరమాండల్ రెడి	111-00
వేరుసెనగ నూనె	45-00
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడి	92-50
అవిసెనూనె రెడి	41-50
ఆముదాలు (మద్రాసి)	70-00
ఆముదాలు పెద్దవి	68-50
ఆముదం (మొదటిది)	36-50
ఆముదం (రెండవది)	31-75
కొబ్బరినూనె రెడి	44-50

యూనిట్ ధర

బొంబాయి మార్చి 23

ఎల్లుండి (25 వ తేదీ) యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు ధర 10-60 తిరిగి కొనుగోలుధర 10-10

నూనెగింజల ధరలు

బొంబాయి. మార్చి 23

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో ధోరణి వెనాదిగానూ మందకొడిగా నూ సాగింది. ఆముదాలు. అవిసెలధరలు తగ్గుదల చూపాయి. మొత్తంమీద ఆముదాలలో 5 వేలక్వింటాళ్ల వ్యాపారం జరిగింది.

ఆముదాలు (ఏప్రిల్) ప్రారంభధర 144-50 కనిష్ఠ ధర 143-87 ముగింపు ధర 144-00.

వేరుసెనగ రెడి 104-50 వేరుసెనగ నూనె రెడి 45-00.

అవిసెలు (ఏప్రిల్) ముగింపు ధర 176-00.

నగర స్టాక్ మార్కెట్

హైదరాబాద్ మార్చి 23

హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం ధోరణి అతి మందకొడిగా ఉండడంతో బేరాలు ఏమీ జరగక పలు కంపెనీల వాటాలుకూడా చేతులు మారలేదు. అన్ని కంపెనీల వాటాల ధరలు క్రితటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి

నగర మార్కెట్

హైదరాబాద్ మార్చి 23

రెడీధరలు:-

ఆముదాలు 140-00

ఆముదం 80-75

వేరుసెనగ 176-00

వేరుసెనగనూనె 44-25

వేరుసెనగపిట్టు 46-00

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు మార్చి 23

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం నేడు సెక్యూరిటీలలోని కొన్ని ప్రముఖ కంపెనీల వాటాలకే పరిమితమై వాటి ధరలు కొంచెం పెరుగుదల చూపాయి

సౌత్ ఇండియా విస్కోజ్ వాటాల ధర 1-00 పెరగగా తిరువాన్కూర్ రేయాన్స్ వాటాలధర 14-00 నుండి 14-125 పెరిగింది

సుగర్స్, పాంటీగ్స్‌లో వ్యాపారం ఏమీ జరగలేదు.

మిశ్రమ జాబితాలో మెట్టూర్ ఒక ప్రకటన చేసారు

పిండి మరపై దాడిలో 80 క్వింటాల్స్ గోధుమ మైదా స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 23

రేషనింగ్ ప్రధానాధికారి శ్రీ జయభారత్ రెడ్డి హోలీసుశాఖ అధికారి శ్రీ రంగయ్యనాయుడు పర్యవేక్షణ క్రింద సికిందరాబాద్ మోండా మార్కెట్‌లోని పాండురంగ ఫ్లోర్ మిల్స్‌పై జరిగిన దాడిలో 80 క్వింటాల్స్ రేషన్ గోధుమ మైదా సుమారు 6500 రూపాయల విలువకల పదార్థాలు స్వాధీనపరుచుకోవడం జరిగింది.

శ్రీ రంగయ్య నాయుడు పర్యవేక్షణ క్రింద సికిందరాబాద్‌లోని సరసింహులు అనే వ్యక్తి ఇంటిపై జరిగిన దాడిలో సుమారు 10 వేల రూపాయల ఖరీదు చేసే (అమెరికా విరాళంగా ఇచ్చిన) 1600 పౌన్లు పాలపొడిని స్వాధీనపరుచుకోవటం జరిగింది నిరసింహులును అరెస్టు చేశారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పద్మారావు ఈ దాడులను నిర్వహించారు.

ఒరిస్సాకు 509 లక్షల మిగులు బడ్జెట్

భువనేశ్వర్, మార్చి 23 (పి.టి.ఐ)

ఒరిస్సా అసెంబ్లీకి ముఖ్యమంత్రి శ్రీ ఆర్.ఎన్. సింగ్‌దేవ్ నేడు సమర్పించిన రాష్ట్రపతి బడ్జెట్‌లో 509 లక్షల మిగులు చూపించారు. రెవెన్యూ ఆదాయం 11994 లక్షలు. ఖర్చు 11,485 లక్షలు చూపారు. కొత్త పన్నులు ప్రతిపాదించలేదు,

కరువు బాధితులకు వివేకవర్ధని విద్యార్థుల సహాయం

హైదరాబాద్, మార్చి 23 (ఎ. ఎన్. ఎస్)

వివేకవర్ధని కళాశాల పగటి, సాయంకాల తరగతుల సిబ్బంది విద్యార్థులు ప్రధాని కరువు బాధితుల సహాయ నిధికి విరాళం యిచ్చిన 3300 రూపాయల మొత్తమును సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎవి. డి. సత్యలేకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామ బ్రహ్మానంద రెడ్డికి అందచేశారు,

కరువుభత్యం హెచ్చింపువల్ల కలిగే అదనపు ఖర్చుకు పూర్తి బాధ్యత రాష్ట్రాలే వహించాలి

లోక్ సభలో మొరార్జీ స్పష్టికరణ

న్యూఢిల్లీ, మార్చి 23 (పి.టి.ఐ)

రాష్ట్ర ప్రభుత్వాలు రమ సిబ్బందికి కరువుభత్యం పెంచినందువల్ల కలిగే అదనపుఖర్చుకు రాష్ట్రాలే పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుందని ఉప ప్రధాని శ్రీ మొరార్జిదేశాయ్ నేడు లోక్ సభలో ప్రకటించారు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తమ సిబ్బందికి కరువుభత్యం హెచ్చించటం దృష్ట్యా చాలినంతగా ఆర్థికసహాయాన్ని చేస్తారా అని శ్రీ ఎస్.ఎమ్. బెనర్జీ ప్రశ్నించగా "ఇది కేంద్రం బాధ్యతకాదు" అని శ్రీ దేశాయ్ అన్నారు.

వేరుసెనగ ఉత్పత్తిదార్ల మహాసభ

హైదరాబాద్ మార్చి 23 (ఎ ఎన్. ఎస్.)

రాష్ట్ర వేరుసెనగ ఉత్పత్తిదారుల మహాసభ ఈ నెల 26న కర్నూలు జిల్లా అహోబిలంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ బేగిరెడ్డి జాలిరెడి అధ్యక్షతన జరుగుతుంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు సభను ప్రారంభిస్తారు.

బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకుల నిరాహారదీక్ష

హైదరాబాద్, మార్చి 23 (ఎ. ఎన్. ఎస్)

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ రాజ బహదూర్ గౌడ్ యూనియన్ నాయకులు మరి నలుగురైదుగురు ఈ నెల 24 నుండి సెక్రటేరియెట్ వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. విజయవాడ కోర్టు రోడ్డులో సెంట్రల్ బ్యాంకు సిబ్బంది గత 40 రోజులుగా జరుపుతున్న పనిమానుకు మద్దతుగా ఈ నిరాహారదీక్ష చేయడం జరుగుతున్నది

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు ఈ నెల 19 నుండి విజయవాడలో నిరాహారదీక్ష జరుపుతున్నారు

25న నగరంలో మాంసం దుకాణాల మూసివేత

హైదరాబాదు. మార్చి 23

హోలీ పండుగ సందర్భంలో ఈనెల 25న నగర మున్సిపల్ పరిధిలోని జంతువధ శాలలు మాంసం దుకాణాలను మూసివేయవలసిందిగా మున్సిపల్ వాటర్ వర్క్స్ పౌర సరఫరాల అధికారి ఒక ప్రకటన చేసారు

సి.ఐ.ఎ. సహాయంపొందే సంస్థలపై దర్యాప్తు

లోక్ సభలో విదేశాంగ మంత్రి హామీ

న్యూఢిల్లీ, మార్చి 23 (యు ఎన్. ఐ)

"మన దేశంలో అభ్యంతరకర కార్యకలాపాల నిమిత్తం అమెరికా గూఢచారిశాఖ (సి ఐ.ఎ) నిధుల నినియోగించటం జరుగుతుండటంపట్ల" లోక్ సభలో పలువురుసభ్యులు నేడు ఆందోళనవ్యక్తం చేయగా. "ఈ విషయాన్ని ఆమూలాగ్రంగా తెలుసుకోగలనని విదేశాంగ మంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా హామీ ఇచ్చారు.

అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆర్. ఉమానాథ్ ఈ విషయాన్ని చర్చకు తీసుకు రావటంతో శ్రీ చాగ్లా జోక్యం చేసుకొని, సి. ఐ. ఎ. కార్యకలాపాలపై సమగ్రమైన దర్యాప్తు జరిపించటానికై కమిషన్ నియమించగలమని ప్రభుత్వంతరఫున చెప్పజాలనని అన్నారు.

అమెరికానుండే కాక తదితర 5 దేశాలు, సూర్యాలద్వారా నిధులు దేశంలోకి రావడంపై గట్టి నిఘా పర్చాటు చేసేవిషయమై దేశీశాంగమంత్రి, తదితర మంత్రులతో సంప్రదించగలనని శ్రీ చాగ్లా అన్నారు.

ఉన్నతాధికార స్థానాలలో ఉన్న పెక్కు సంస్థలకుచెందిన ప్రముఖుల పేర్లు సి. ఐ. ఎ. కార్యకలాపాల సందర్భంలో వినవస్తున్నాయనే విషయం దృష్ట్యా దర్యాప్తు జరిపే దుకై కమిషన్ నియమించాలని ప్రతిపక్షాలు. కాంగ్రెసేతరు చెందిన పలువురు సభ్యులు కోరారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ ఉమానాథ్. అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన పలువురు అధికారులను పేర్కొని, ఆటివల జనరల్ ఎన్నికలలో వారు ప్రవేశం కల్పించుకొన్నారని అన్నారు. అమెరికా రాయబార కార్యాలయానికి రేడియో ప్రసార యంత్రం ద్వారా. సి ఐ. ఎ. కేంద్ర కార్యాలయంలో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు.

మన దేశంలో వివిధ విద్యాయువజన తదితర సంస్థలకు సి. ఐ. ఎ. నిధులను అందజేస్తున్న పెక్కు అమెరికన్ సంస్థల పేర్లు ఆయన తెలిపారు. ఈసందర్భంలో ఉపప్రధాని శ్రీ మొరార్జీ, పార్లమెంటు మాజీసభ్యుడు శ్రీ రవీంద్రవర్మ మొదలైనవారి పేర్లు ఆయన ప్రస్తావించారు.

సి.ఐ.ఎ. కార్యకలాపాలపు గురించి న్యూయార్క్ టైమ్స్ నుండి శ్రీ ఉమానాథ్ ఉదహరించారు.

సి. ఐ. ఎ. అమెరికా ప్రభుత్వంలో అంతర్భాగమని, ఆవిధంగా అది అధ్యక్షుడు జాన్సన్ పర్యవేక్షణక్రింద ఉన్నదని ఆయనఅన్నారు

సి ఐ.ఎ. వార్షికబడ్జెట్ మూడువేల కోట్ల రూపాయలనిఆయన పేర్కొన్నారు.

ఈ వ్యవహారంపై దర్యాప్తునిమిత్తం కమిషన్ నియమించే విషయమై మంత్రివర్గంతో సంప్రదించవలసిందని శ్రీ మధులిమాయె సూచించారు.

శ్రీ చాగ్లా:- "మంత్రివర్గంతో సంప్రదిస్తాను. అవసరమైతే గౌరవనీయ చర్చలేమిటో సభకు నివేదిస్తాను."

ఈ వ్యవహారంపై చర్చ సందర్భంలో శ్రీ మొరార్జీ శ్రీ ఎస్వీ సింగ్ పేర్లు ప్రతిపక్షాలు వారు ప్రస్తావించారు. సి. ఐ. ఎ. నిధులు పరోక్షంగా పొందుతున్న సంస్థలకు చెందిన వారంటూ జనసంఘ నాయకుడు శ్రీ బాల్ రాజ్ మధోక్, శ్రీ వి. కె. కృష్ణమీనన్ల పేర్లను కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు.

ఈ సందర్భంలో పేర్కొన్న సంస్థలు పరోక్షంగా సి. ఐ.ఎ. నిధులు పొందుతున్నాయనేవిషయం తెలియక వాటితో సంబంధాలు కలిగిఉన్నవ్యక్తులను తాను తప్పుపట్టదలచుకోలేదనీ అయితే విషయం తెలిసికూడా (సి.ఐ.ఎ. నిధులని తెలిసి కూడ) నిధులుపొందిన వారెవరైనా ఉంటే వారిపై చర్య గైకొనగలమని శ్రీ చాగ్లా అన్నారు

ప్రతికార్డుకు కిలో సెనగపప్పు సరఫరా

హైదరాబాద్ మార్చి 23

రేషన్ కార్డులుగల వారికి రేషను దుకాణాలలో కార్డు ఒక్కంటికి నెలకు. ఒక కిలో గ్రాము చొప్పున సెనగపప్పు సరఫరా చేస్తారని పౌర రేషనింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలుపుతున్నారు. కార్డులుగలవారు ఏమతమ రేషను దుకాణాలనుంచి ఒక కిలోకు రూపాయి 27 పైసల చొప్పున తెప్పించి సెనగపప్పు కొనుకోవలసిందిగా కూడా ఆయన కోరుతున్నారు.

హోలీకి పాల సరఫరా

హైదరాబాద్ మార్చి 23

హోలీ పండుగ సందర్భంగా మార్చి 24, 25, 26వ తేదీలలో ప్రస్తుత పాల సరఫరా కేంద్రాలపద్ధతి పూర్తి పాలను మామూలు మోతాదులో లీటరుకు రూపాయి 20 పైసల చొప్పున (అర లీటరు సీసాకు లేక విడిగా 60 పైసలు) సరఫరా చేస్తారు.

వివాహాది శుభకార్యములకు
బనారస్, కాంచీపురం, ధర్మవరం పట్టులు
దేహాతి మరియు ఫ్యాన్సీ రకాలు
సరసమైన ధరలకు లభించును
వెంకటరమణ బనారస్ సిల్క్ హౌస్
ఆంధ్రబ్యాంక్ ఎదుట. సికిందరాబాద్.
ఫోన్ : 73648

ఫ్లోరింగ్ టైల్స్‌కు ఉపయోగించండి
హిందుస్తాన్ టైల్స్
గట్టితనానికి, అందానికి, ఫినిష్‌కు పేరొందినది
హిందుస్తాన్ టైల్స్ సిమెంట్ ఇండస్ట్రీస్ (హైదరాబాద్)
ఫ్యాక్టరీ: హైదరాబాద్-13 ఫోన్: 47295
ఆఫీసు: 5.2 149. 148. ఆర్ పి.రోడ్. సికిందరాబాద్, ఫోన్: 75767

చౌక మన్నిక
జెన్‌సోలిన్ రంగు
జెన్‌సోలిన్ ప్లాస్టిక్ వాల్ ఫినిష్ ధర తక్కువే అయినా అనేక రంగులలో, అతి అందమైన శ్రేష్ఠమైన రంగు.
జెన్‌సోలిన్ సింథటిక్ ఎనామెల్ క్విక్ డ్రైయింగ్ ప్రకాశవంతంచేసి కొత్త దనంచేకూరుస్తుంది.. అనేక అందమైన రంగులనుంచి మీకు నచ్చినదానిని ఎన్నుకోవచ్చు.

ఉత్పత్తిదారులు: జెన్‌సన్ & నికల్‌సన్ ఎక్కువగా అమ్ముడవుతున్న రోబియాలక్ ఉత్పత్తిదారులు!

ప్రతి సంవత్సరము పురోభివృద్ధి...
కనరా బ్యాంక్ యొక్క మూల ధనము యిప్పుడు 123 కోట్లకు మించింది
123000000
ది 31.12.1966 నాటికి

డెపాజిట్లు	రు. 114.04	కోట్లు
చెల్లించబడిన మూలధనము	రు. 1.25	కోట్లు
రిజర్వులు	రు. 1.36	కోట్లు
పెట్టుబడులు	రు. 36.35	కోట్లు
అడ్వాన్సులు	రు. 66.39	కోట్లు
మూలధనము	రు. 123.57	కోట్లు

నికర లాభము రు. 35.67 లక్షలు

ఏలా చూసినా యీ సంవత్సరము మరువలేనిదిగానే ఉంది. మేము వజ్రోత్సవము జరుపుకొంటున్న యీ సంవత్సరము జాతీయ సేవలో విజయవంతమైన 60 ఏళ్లు నిండుటను తెలుపుతోంది. కనరా బ్యాంకు యింకా నిలకడ నిజాయితీలలో పురోభివృద్ధి గాంచుతూనే ఉంది. మీ అండదండలతో సాధ్యమైన యీ పురోభివృద్ధి భావిలో కూడ మాకు సమ్మతమును కలిగిస్తోంది. మీ శ్రేయస్సుకు, యింకా ఘనముగా సేవ చేస్తూ పురోభివృద్ధి గాంచుటకు మేము మరొకసారి కంకణము కట్టుకొంటున్నాము.

240 పైగా బ్రాంచీలు ప్రపంచమంతటా బిజినెస్ చెయ్యటం జరుగు.

కనరా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: లైట్‌హౌస్ హిల్, మంగుళూరు * అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 112, జయచామరాజేంద్ర రోడ్, బెంగుళూరు

శ్రీ కాంతారావు, కృష్ణ, కృష్ణకుమారి, సంధ్యారాణి, సుకన్య, నెల్లూరుకాంతారావు మొ॥

దీపక్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రామా-వరంగల్ ప్రభాత్-ఖమ్మం

6వ సంయుక్తవారం

భారత నారీ పాతివ్రత్యాన్ని చూచి ఆనందించండి!

అంజలీదేవి సమర్పించు చిన్న బ్రదర్స్

* సతీసుమతి *

సాగర్-హైదరాబాద్ ప్యాలెస్-సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

లక్ష్మి-వరంగల్ శ్రీనివాసమహల్-ఖమ్మంటెంట్

వాణి రిలీజ్

నేడే మధ్యాహ్నం 12-30 కు గొప్ప విడుదల

అత్యంత అనుమానాస్పదములు, అద్భుత ప్రణయ ఘట్టాలతో నిండిన మహత్తర చిత్రం.

పర్గమ్ చిత్రాన్ని

రాత్ ఔర్ దిన్

* ఫిరోజ్‌ఖాన్ మేనకా ఎం. ఎ. ఖాదర్ నిర్మాత: గుప్త, షేర్, హాలెన్ నూతన నటి లలితా ఛట్టా

దర్శకత్వం శివకుమార్ సంగీతం ఉషాఖన్న

రాయల్ హైద్రాబాద్ లిబర్టీ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు:

12-30, 3-30, 6-30, 9-30

మరియు

అప్సర బోరంగాబాద్ అమర్ ఛాయా జాల్నా

....శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్

కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంబంధాల పునః పరిశీలనావశ్యకత

బడ్జెట్ పై ప్రతిపక్ష నాయకుల విమర్శ

(1వ పేజీ తరువాయి)

పోరంపాడు ప్రాజెక్టుకు కేటాయింపు "కంటితుడుపు" వ్యవహారంగా ఉన్నదని మరో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

బడ్జెట్ నిరుద్యోగం పెంపుదలకు హామీ ఇచ్చేవిధంగా ఉన్నదని శ్రీ బద్రి విశాల్ పిట్టి (ఎస్. ఎస్. పి) వ్యాఖ్యానించారు.

ప్రభుత్వవ్యయంలో పొదుపు చేయడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేయడం ఉత్తమమైన మార్గమని శాసన మండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి చెప్పారు.

బడ్జెట్ ఎప్పటివలె నిరుత్సాహం కలిగించడమే కాక, ధరల పెరుదలను అరికట్టడంవంటి ప్రజల తక్షణావసరాలను పూర్తిగా విస్మరించినదని బడ్జెట్ పై వ్యాఖ్యానిస్తూ శ్రీ రాఘవాచారి అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళాకోరు స్థితిలో ఉన్నది కాబట్టి ప్రజాశ్రేయాలంలో కొత్త పన్నులు విధించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. విద్యారంగానికి కేటాయింపును తగ్గించడం వల్ల విద్యా వ్యాప్తికి విఘాతం కలుగుతుంది. పోరంపాడు ప్రాజెక్టుకు నామమాత్రంగా నిధులు కేటాయించారు అని శ్రీ రాఘవాచారి విమర్శించారు. జిల్లా స్థాయిలో బడ్జెట్ పద్ధతిని ప్రవేశపెట్టడంలేదని ప్రతిపాదన పట్ల ఆయన హర్షం ప్రకటించారు.

మాజీమంత్రి మృతికి అసెంబ్లీ సంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23

న్యాయశాఖ మాజీమంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి, అసెంబ్లీ మాజీసభ్యుడు శ్రీ పి. గురురాజు ఇద్దరి మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ అసెంబ్లీ నేడు తీర్మానాలు ఆమోదించింది.

లోక్‌సభలో బడ్జెట్ పై చర్చ సమయంలో ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 23 (పి టి ఐ)

కేంద్ర-రాష్ట్రాల ఆర్థిక సంబంధాలపై పునః పరిశీలన జరగాలని, లేదా కనీసం రాష్ట్రాలకు నిధులు కేటాయించడంలో ఉదారంగానైనా వ్యవహరించాలని లోక్‌సభలో నేడు 1967-68 తాత్కాలిక బడ్జెట్ అంచనాలపై చర్చ ప్రారంభమైనప్పుడు ప్రతిపక్షాలవారు కోరారు.

కాంగ్రెసేతర సభ్యులు మాత్రం తమ ప్రసంగాలను కేవలం ప్రజాశ్రేయస్సుపై పెట్టుబడి దానిలో అంశాల వరకే పరిమితం చేశారు. అయితే అందులోనే పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు ప్రకటించారు.

కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను పునః పరిశీలించాలన్న అభ్యర్థనను బలపరిచారు. స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పి. కె. దేవ్ చేశారు.

ఆయన అభ్యర్థనను సమర్థిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం కేంద్ర ప్రభుత్వం "వడ్డీ వ్యాపారిగా" వ్యవహరించరాదని, రాష్ట్రాలను "బాకీదార్లు"గా పరిగణించరాదని అన్నారు. అన్ని రాష్ట్రాలు కలిస్తేనే భారతదేశం పర్వర్ధదని మరువరాదని ఆయన అన్నారు.

నేటిచర్చ ముగిసే సమయంలో మాట్లాడుతూ మద్రాసుకు చెందిన డి. ఎమ్. కె సభ్యుడు, ఇంకో ఆరుగురు ముందుకు వెళ్లారు. అనంతరం కేంద్రరాష్ట్ర సంబంధాలనే పునఃపరిశీలించాలని ఆయన కోరారు. రాష్ట్రాలకు ఎక్కువ సామ్మె కాకుండా ఎక్కువ అధికారాలు కూడా ఉండాలని కోరారు. దేశఆర్థిక వ్యవస్థ భిన్నాభిన్నంకావడానికి రాష్ట్రాలే కారణమనడం సరికాదని, మితిమీరిన కేంద్రీకరణ, రాజ్యాంగప్రకరణలను తప్పుగా అర్థంచేసుకోవడం కారణాలని ఆయన అన్నారు.

శ్రీ మతి కారకేశ్వర్ సిన్హా (కాం) ప్రజాశ్రేయాపెట్టుబడిని శక్తికిమించి నిర్ణయించుకోవడం, రూపాయి విలువ తగ్గించుకోవడమంత పెద్దతప్పుకాగలదని హెచ్చరించారు.

తర్వాత మాట్లాడుతూ ఒరిస్సా కాంగ్రెసేతర సభ్యుడు శ్రీ సి. పాణిగ్రాహి ప్రజాశ్రేయా పెట్టుబడి విషయంలో "ఐతేలు" "కానీల"కు స్థానం లేదని, పెట్టుబడిని తగ్గించినట్టయితే యువతరం ఆశలను ప్రభుత్వం తీర్చలేదని అన్నారు.

శక్తికిమించిన ప్రజాశ్రేయవల్ల లోటు బాధ్యత ద్రవ్యవిధానం, ద్రవ్యోల్బణం తప్పుపుగనుక దానికి స్వస్తి చెప్పాలని అన్నారు.

29 న డిప్యూటీ స్పీకర్ ఎన్నిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 23

ఈనెల 29వ తేదీన డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగాలని స్పీకర్ నిర్ణయించారు ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు.

శ్రీ పి. గున్నయ్య, శ్రీమతి రామకుమారి దేవి, శ్రీ వి. పాలవెల్లి, డాక్టర్ టి. ఎస్. మూర్తి-నలుగురినీ అధ్యక్షమండలికి స్పీకర్ నామినేట్ చేసారు

హర్యానాలో కొత్త మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం

చండీగఢ్, మార్చి 23 (పి.టి.ఐ)

హర్యానాలో నిర్వాటుకాలమున్న తొలి కాంగ్రెసేతర మంత్రివర్గం 17 మంది సభ్యులతోకూడి ఉంటుందని ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్న రావు బీరేంద్రసింగ్ నేడిక్కడ ప్రకటించారు

ముఖ్య మంత్రితో 10 మంది కేబినెట్ హోదాకల మంత్రులు ఇద్దరు సహాయ మంత్రులు ఇద్దరు డిప్యూటీ మంత్రులు ఉంటారు.

రాష్ట్రపతి పదవికి తిరిగి జయప్రకాశ్ పేరు సూచన

న్యూఢిల్లీ మార్చి 23 (పి టి ఐ)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రాష్ట్రపతి కావాలని అందరూ ప్రత్యేకంగా కోరినట్లయితే ఆయన దేశం పిలుపును అందుకోవడానికి ముందుకు వెళ్లగలరని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్ మసాని. ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషీ పి ఎస్. పి నాయకుడు శ్రీ నాథ్ పాయి సోషలిస్టు సంయుక్త ప్రకటనలో తమ అభిప్రాయాన్ని ప్రకటించారు

రాష్ట్రపతి ఎన్నికసమయం దగ్గరపడుతున్న తరుణంలో ఈ ఉన్నతపదవికి అన్ని విధాలా తగిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను రాష్ట్రపతిగా ఎన్నుకోవాలన్న ప్రతిపాదనపై ప్రజలద్వారా కేంద్రీకరించ కేయడానికి సమయం ఆసన్నమైందని భావిస్తున్నామని సంయుక్త ప్రకటనలో ముగ్గురు నాయకులు పేర్కొన్నారు.

నేటి పరిస్థితులలో పార్టీలకు అతీతంగా ఉన్నటువంటి వ్యక్తి, అందరి ఆదరాభిమానాలనూ పొందగల్గిన వ్యక్తి సైతిక్నాయకత్వం వహించగల వ్యక్తి రాష్ట్రపతిగా ఉండడం అగత్యమని కూడా వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనకు సర్వ సమ్మతి లభిస్తే జయప్రకాశ్ నారాయణ్ పిలుపును అతిక్రమించకుండా ఉండరని వారు తమ అభిప్రాయాన్ని ప్రకటించారు.

లోక్‌సభ కమ్యూనిస్టు గ్రూపులో సభ్యత్వంపై వివరణ

న్యూఢిల్లీ మార్చి 23 యు ఎన్ ఐ

లోక్‌సభలోని మితవాద కమ్యూనిస్టుపార్టీ ఛీఫ్‌విప్ శ్రీ ఎస్. ఎమ్. బేనర్జీ సడలా ప్రకటనచేస్తూ తాను ఇండిపెండెంట్ సభ్యుడినే అని పేర్కొన్నారు

ఒంటరిసభ్యుడుగా కొనసాగిస్తూ ఉండదుగనుక కమ్యూనిస్టు పార్లమెంటరీ పక్షంలో తాను చేరానని "కాన్పూర్ నిరోధ్ ఆర్డినెన్స్ నుండి విస్తృతమైన అభిప్రాయం పొందగలిగితే ఆ దిశగా నేను ఆలోచిస్తాను" అన్నారు.

అసెంబ్లీలో ధన్యవాదాల తీర్మానంపై చర్చ

(1వ పేజీ తరువాయి)

పథకా నిర్వహణదక్షతనుకొనియాడారు. ప్రజావిశ్వాసాన్ని చూరగొని రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి కారకుడైన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కూడా ఆయన అభినందించారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ భూమి శిస్సు రద్దు చేయడం వల్ల వచ్చే నష్టాన్ని మద్యనిషేధం రద్దు చేయడం ద్వారా పూడ్చవచ్చునన్నారు

ప్రభుత్వ ప్లానింగ్ విధానం అశాస్త్రీయతతో కూడుకొన్నదని కేవలం అవాస్తవికమైనదిగా ఉందని ఆయన విమర్శించారు.

రాష్ట్ర చతుర్థ ప్రణాళికకు ప్రభుత్వం ఇంకా తుదిరూపు మివ్వలేక పోయిందని కూడా ఆయన అన్నారు.

ఎల్లప్పుడూ ఆదాయాలు తెచ్చుకుంటూ ఉండడం చూస్తూంటే అవి పానిగులోనే లోపం ఉన్నట్టు స్రవవపడుతున్నదని. కొత్త పన్నులద్వారా ప్రజాశ్రేయకు నిధులు సమకూర్చడం, ప్రజాశ్రేయవల్ల ఏమైనా ఫలితాలు చేకూరితే అవి శాస్త్రీ అధికార పార్టీని బలపరచేవారికి చెందుతున్నాయని శ్రీ లచ్చన్న అన్నారు.

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించే విషయంలో కేంద్రదగుడి హామీ పొందడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైనదని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధించడానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలని స్వతంత్రపార్టీ నాయకుడు అన్నారు.

వెనుకబడిన తరగతుల ఆదిశాసుల రాష్ట్ర హైకోర్టు కొట్టివేయగా ప్రభుత్వం ఇంతవరకు సుప్రీంకోర్టుకు అప్పీలు చేయలేదని ఆయన అన్నారు.

శ్రీ అచ్చన్న రెవెన్యూబోర్డురద్దుకు అనుకూలత ప్రకటించారు. కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ గోవిందరావు ఈ అభిప్రాయాన్ని బలపరుస్తూ రెవెన్యూ బోర్డును రద్దుచేయకుండా పేదఉద్యోగులను తొలగించ జాస్తున్నారెందుకని ఆయన ప్రశ్నించారు.

చర్చవందర్భంలో హౌసు సర్జన్ల ఉపవాసదీక్షనం సమస్య కూడా వచ్చింది. ఉద్యమాన్ని ఉపసంహరించుకొనవలసిందిగా ప్రభుత్వంవారిని కోరాలని ఎన్. జి. వోలకు సహాయంచేసినట్లే వారికి కూడా కొంతసహాయం ప్రకటించాలని శ్రీ నరసారెడ్డి అన్నారు.

శ్రీ గోవిందరావు హౌస్ సర్జన్లు, విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగులు, సహకార జ్యాంకు ఉద్యోగులఅభ్యర్థనలు న్యాయబద్ధమైనవన్నారు.

నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులన్నిటిని కేంద్రమే స్వీకరించాలని శ్రీ నరసారెడ్డి సూచించారు. కేంద్రాదాయం నుండి ఆదాయపన్నులోని రాష్ట్రవాటాను హెచ్చించాలని కోరడం అవసరమని ఆయన సూచించారు.

పనూలయ్య మొత్తాన్నిబట్టి కాకుండా జనాభా ప్రాతిపదికపై ఆదాయంపన్ను చేటాయింపు జరుగాలని ఆయన కోరారు.

ఎరువుల పంపిణీ లోపభూయిష్టంగా ఉండటం ఈ పద్ధతిని పూర్తిగా మార్చివేయాలని ఆయన సూచించారు.

శ్రీమతి కుముదినీదేవి ఈ ఎరువుల పంపిణీగురించి మాట్లాడుతూ ఎరువుల పంచాయితీ సమితి అధికారులచేత ఆయుధంగా తయారైనదన్నారు. ఎరువుల పంపిణీ పరిశీలకులు, రెవెన్యూ అధికారులకు అప్పగించాలని ఆమె అన్నారు

మహబూబ్‌నగర్ జిల్లాలో నిత్యపేద ధరలపై ఆహారధాన్యాలు సరఫరా చేయాలని అనావృష్టివల్ల ప్రానాదులేకుండా బాధపడుతున్న పశువుల మేత సమకూర్చడం జాలా ముఖ్యమని ఆమె అన్నారు

చర్చ రేపు ఉదయం 8-30 గంటకు కొనసాగుతుంది.

మెరాజ్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

న్యాయాలు [illegible]

[illegible] పరిశీలనలో [illegible] తగ్గింపు నివారణ ముమ్మరం చర్యలు చేపట్టడం జరిగిందనీ ప్రజలందరికీ అట్టి యోచనే లేదనీ ఎవరికి పరిపాలన పాలన కావడం, జరిగింది అని వారి పాలన అన్నారు పాలనలో [illegible] సమాధానాలు [illegible] అనేవారు అనేవారు [illegible] తగ్గింపుకైనా ఆదాయం పెరుగుతుందని ప్రజల అభ్యర్థనలు ప్రకటించింది. అటువంటి తాను కలిగాయా అనిఅడిగిన ప్రశ్నకు చాయ. "[illegible] అవసరం [illegible] అని శ్రీ దేశాయి అన్నారు

మన పాలనలో ప్రజాసేవకు ప్రజలకు [illegible] పెట్టడం జరిగిందని శ్రీ దేశాయి వివరించారు. "అదేమంటే [illegible] పెట్టడం [illegible]" అని ఆయన అన్నారు.

శ్రీమతి [illegible] ప్రశ్నకు సమాధానం [illegible] మూడాయి విలువ తగ్గింపువల్ల [illegible] తగ్గిపోయాయనడం [illegible] శ్రీ దేశాయి అన్నారు. [illegible] పరిస్థితులు దేశంలో [illegible] ఆర్థికవేత్తలు [illegible] అని [illegible] అన్నారు.

27-3-67 సోమవారం ప్రారంభం

యూరోపుకు 27 వర్యాయములు జపానుకు 9 వర్యాయములు, అమెరికా, ఈజిప్టు, ఇరాన్, ఇరాక్, ఆఫ్రికా దేశములకు 11 వర్యాయములు పర్యటించిన తర్వాత హైదరాబాద్‌కు వస్తున్నారు

ప్రపంచ ఖ్యాతినార్జించిన ప్రముఖ మెజీషియన్

పద్మశ్రీ

పి. సి. సర్కార్

రవీంద్రభారతి-హైదరాబాద్

రోజూ ఒకే ప్రదర్శనం-రాత్రి 8-30కు

ముందుగా టికెట్లు కొనుక్కోండి!

ఉదయం 10-00, 1-00 గం. సాయంత్రం 5-00 6-00 మధ్యన

రేట్లు: రు. 10/- 5/- 3/- 2/- పరిమిత కార్యక్రమములు

సర్కస్ సౌకర్యముల సహాయార్థం

సికిందరాబాద్ రోటరీక్లబ్ నవర్పించు

మేటి చిత్రం

రాజ్‌ఖోస్లా వారి

"అనిత"

30-3-67 గురువారం రాత్రి 9-30 కు

నవరంగ్

హైదరాబాద్

రేట్లు: 7/- 5/- 3/- 2/-

నేటి రాత్రి నేటి రాత్రి

గగుర్పాటుగొల్పే గూఢచారి సాహస కృత్యాలు

"స్క్రెట్ ఏజంట్ ఎఫ్ ఎక్స్-18"

(వయోజనులకు మాత్రమే) ఈస్ట్‌మన్ కలర్ సినిస్కోప్

ఈజీ కార్డ్స్ జానీకేజ్ జూకసిడాక్ మైన

నటరాజ్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నేడే చూచి ఆనందించండి!

ప్రేక్షకులు, పత్రికలు పొగడుచున్న

విశ్వశాంతి వారి

* కంచుకోట *

[illegible] రామారావు, రాజశ్రీ, కాంతారావు, చంద్రకళ, రాజసులోచన, జానకి, పద్మనాభం, రమణారెడ్డి [illegible] విజయలక్ష్మి, భూపతిరాజు

ప్రభాత్ హైదరాబాద్ అప్సర (లాల్ దర్వాజ) హైదరాబాద్

అంజలి-సికిందరాబాద్

రోజూ 4 ఆటలు 10-30, 2-15, 6-00, 9-30

మరియు

మోహన్-నిజామాబాద్

వాణి రిలీజ్

ఆకాశవాణి

శనివారం 25-3-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-00 భక్తిరంజని (విజయవాడనుండి రికార్డు) 6-10 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 గానమధుర 7-45 మనం సంగీత్ మనోరమా వ్యాపారి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడకేంద్రం 9-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరుణభారతి యువజనుల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథి పై 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చహాల్ పహల్ 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడకేంద్రం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు వార్తలు 6-15 హిందీయ వార్తలు ఉర్దూ హైదరాబాద్ కడపలు మాత్రమే 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 పుస్తక సమీక్ష విజయవాడ నుండి నాటిక 8-40 చిత్రసీమ 8-15 8-00 ప్రసంగం (హిందీ) 8-10 విరామ సంగీత 8-20 ప్రసంగం (ఉర్దూ) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము శెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10 వాతావరణ సూచన అనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

388.8 మీ (900 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు శనివారములు మాత్రము

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

శ్రీకాకుళం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

ఉ॥ (89.42 మీ 3355 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 చిత్రసీమ 2-30 కె. అనంతరామారావు వయోలిన్ 3-30 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

సా॥ (62-50 మీ 4800 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-20 వాతావరణశీర్షతరంగములు: నిలయవిద్వాంసులు 8-30 హైదరాబాద్ ఎ వలె 9-20 విరామసంగీతం (ఢిల్లీ నుండి రికార్డు) 9-30 హైదరాబాద్ ఎ వలె 11-10 వాతావరణ సూచన అనగణమన ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం. ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 సుజాతధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 పాలవెల్లి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము హైదరాబాద్ నుండి రికార్డు 1-00 తరుణభారతి యువజనుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రికార్డు) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 ఆధ్యాత్మిక రామాయణకీర్తనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ముఖ్య ప్రకటనలు విరామసంగీతం 6-30 సంటీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ కడప 7-30 పుస్తక సమీక్ష (హైదరాబాద్ నుండి రికార్డు) 7-45 రక్తప్రసారం నాటిక 8-00 కల్పలత (శ్రోతలు కోరినపాటలు) 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామసంగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 అనగణమన ప్రసార సమాప్తి.

Printed by K. R. Partabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal M.E.E. Editor: Gora Sastry.